# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 8, సెప్టెంబర్ 2023 16 పేజీలు








## కొనసాగుతున్న మూసీ వరద ప్రవాహం

-ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




16లో...

# ఆలస్యం కానున్న టిక్కెట్ల ఖరారు

- కొనసాగుతున్న కసరత్తు
- ఆశావహుల్లో టెన్షన్
- బహిరంగ సభపై కాంగ్రెస్ నేతల దృష్టి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** జరగబోయే ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నుండి ఎంతో మంది ఆశావహులు ధరఖాస్తులు చేసుకున్నారు. ఆగస్టు 18 నుండి 25 వరకు హైద్రాబాద్ గాంధీభవన్‌లో ధరఖాస్తులు స్వీకరించిన సంగతి తెలిసిందే. వాస్తవంగా సెప్టెంబర్ మొదటి వారంలో టిక్కెట్లు ఖరారు చేయనున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ పేర్కొంది. ఈ క్రమంలో ఈ నెల 6న హైద్రాబాద్‌లో కాంగ్రెస్ పెద్దలు, ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ సభ్యులు అభ్యర్థుల ఎంపిక విషయమై విస్తృతంగా చర్చించారు. అందరి అభిప్రాయాలను సేకరించారు. మెజార్టీ స్థానాల్లో ఒక్కొక్కరినే ఎంపిక చేయాలనే అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. సమావేశం చర్చలు, అభిప్రాయాల సేకరణకే పరిమితమైంది తప్ప అభ్యర్థులను మాత్రం ఎంపిక చేయలేదు. మరోసారి కమిటీ సమావేశమై పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొనడంతో ఆశావహులు నిరాశ చెందడంతో పాటు వారిలో టెన్షన్ పెరిగింది.

వివరాలు 2లో..



## రాబోయే శాసన సభ ఎన్నికల సందర్భంగా సరిహద్దు రాష్ట్రాల పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం




16లో...

## మరమరాల తయారీకి పెట్టింది పేరు కట్టంగూర్

80ఏండ్ల కిందట వెలసిన పరిశ్రమ..
ఎంతోమంది కుటుంబాలకు ఉపాధి...



8లో...

భయపెడుతున్న డెంగ్యూ, వైరల్ ఫీవర్స్

# వణికిస్తున్న వైద్యం

- రోగుల పాలిట యమకింకరులు ఆర్‌ఎంపీలు
- జ్వరం ఏదైనా ఖరీదైన వైద్యం
- టెస్టుల పేరుతో నిలువు దోపిడీ
- ల్యాబ్ నిర్వహకులతో మిలాఖత్
- పట్టింపులేని వైద్యశాఖ
- అరకొర సదుపాయాలతో అల్లాడుతున్న రోగులు



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు నేటికి ప్రభుత్వం వైద్యం అందని ద్రాక్షలా మిగిలింది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. రోగం వచ్చిందని వైద్యశాలకు వెళ్తే అక్కడ వైద్యుడు అందుబాటులో ఉండరు. వైద్యుడు ఉన్న వ్యాధికి వైద్యుడుకు సంబంధం ఉండదు. దీంతో చేసేది ఏమి లేకపోవడంతో గ్రామీణ వైద్యులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాలు ప్రజా ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రకటనలు ఇవ్వడమే తప్ప అవి పల్లె ప్రజానీకానికిఇక ఏ మాత్రం ఉపయోగపడటం లేదన్నది సుస్పష్టం.

2లో...

# ఆలస్యం కానునన్న టిక్కెట్ల ఖరారు

మొదటి పేజీ తరువాయి

అభ్యర్థులను ఎంపిక చేసి ప్రకటించడానికి మరో 10 రోజులు పట్టవచ్చని తెలుస్తుంది. అన్ని కోణాల్లో పరిశీలించి చర్చించి జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మాజీ మంత్రులు, సీనియర్ నాయకుల సలహాలను, అభి ప్రాయాలను తీసుకుని నిర్ణయించనున్నారు. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు కొంత జాప్యం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అభ్యర్థుల ఎంపికకు కసరత్తు ప్రారంభించినప్పటికీ ఖరారుకు మాత్రం సమయం తీసుకుంటుందని పార్టీ నాయకులు అంటున్నారు. దీంతో ధరఖాసు_ లు చేసుకున్న ఆశావహులు మరి కొంత సమయం వేచి చూడక తప్పదు. జాప్యం అవుతున్నా కొద్ది వారిలో టెన్షన్ పెరుగుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో 130 మంది ధరఖాస్తులు చేసుకున్న సంగతి తెలిసిందే. ఎక్కువగా తుంగతుర్తి నియోజకవర్గంలో, తక్కువగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ధరఖాస్తులు చేసుకున్నారు. వీరంతా కాంగ్రెస్ పెద్దలతో తమకున్న పరిచయాలు, పలుకుబడిని ఉపయోగించి సీట్లు దక్కించుకునేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. టిక్కెట్లు ఖరారు చేయడంలో ఆలస్యం చేయకుండా త్వరగా ప్రకటిస్తే బాగుంటుందని పలువురు ఆశావహులు అభిప్రాయపడుతున్నారు. టిక్కెట్లు ఆశించి భంగపడ్డ వారిని బుజ్జగించాలన్నా, విభేదాలు తలెత్తకుండా ఉండాలన్నా ఐక్యతా రాగం ఆలపించాలనా ్న ముందుగానే టిక్కెట్లను ఖరారు చేయాలంటున్నారు. లేని పక్షంలో పార్టీ అధిష్టానానికి ఏర్పడే సమస్యలు తలనొప్పిగా మారనున్నాయి. 2018లో కూడా టిక్కెట్ల ఖరారులో జాప్యం జరగడంతో మెజార్టీ నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులు స్వపక్షంలోనే సమస్యలు ఎదుర్కొన్నారు. పలు చోట్ల ఎన్నికల్లో నష్టపోయారు. గత అనుభవాలను నెమరువేసుకుని టికె ్కట్లు త్వరగా ఖరారు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. అధికార పార్టీ బిఆర్ఎస్ టిక్కెట్లు ఖరారు చేసి 15 రోజులు గడిచింది. అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గెలుపుకు వ్యూహరచన చేసుకుంటున్నారు. అసమ్మతివాదులను బుజ్జగిస్తున్నారు. గెలుపు లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ మాత్రం నేటికీ టిక్కెట్లు ఖరారు చేయకపోవడంతో ఆశావహులు ప్రస్తుతం నెలకొన్న రాజకీయ సమీకరణలు, పరిస్థితులను బేరీజు వేసుకుని నిరాశ చెందుతున్నారు. హైద్రాబాద్‌లోనే అభ్యర్థులను ఎంపిక చేసి ఎఐసిసి ఆమోదానికి పంపే విధంగా ప్రదేశ్ ఎన్నికల కమిటీ నిర్ణయించింది. బిసిలు, మహిళలు, యువత కూడా ఈ సారి సముచిత ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మరోసారి స్క్రీనింగ్ కమిటీ సమావేశమై ఖరారు చేసిన అభ్యర్థుల వివరాలను ప్రకటించనున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర కాంగ్రెస్ నేతలంతా ఈ నెల 16, 17న హైద్రాబాద్‌లో జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం, బహిరంగ సభపైనే దృష్టిసారించారు. ఈ క్రమంలోనే అభ్యర్థుల ఎంపిక ఆలస్యం కానుంది. 16న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కానుంది. 17న భారీ బహిరంగ సభ హైద్రాబాద్‌లో నిర్వహించి ఐదు అంశాలతో కూడిన డిక్లరేషన్ ప్రకటించనున్నారు. పార్టీ అగ్రనేత సోనియా గాంధీ, సీనియర్ నాయకులు, ఎంపి రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, ముఖ్య కాంగ్రెస్ నేతలు బహిరంగ సభకు హాజరు కానున్న నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నేతలంతా కార్యక్రమ విజయవంతంపై దృష్టిసారించారు. ఈ కార్యక్రమాల అనంతరమే అభ్యర్థుల ఎంపిక ఖరారు కావచ్చంటున్నారు. మరో 10 రోజుల పాటు ఆశావహులు ఎదురుచూడక తప్పదు. కాగా ఈ నెల 6న హైద్రాబాద్‌లో జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల సమావేశానికి భువనగిరి ఎంపి, టిపిసిసి స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గైర్హాజరయ్యారు. ఎఐసిసి ప్రకటించిన కమిటీల్లో తనకు ప్రాధాన్యత ఇవ్వలేదని సమావేశానికి దూరంగా ఉన్నారు. ఈ క్రమంలో సమావేశానికి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేతలు హైద్రాబాద్‌లోని కోమటిరెడ్డి నివాసానికి వెళ్లి బుజ్జగించారు. కోమటిరెడ్డి కూడా తన అభిప్రాయాన్ని వారికి వివరించారు. పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నానని, ప్రజా సమస్యలపై ఎన్నో ఉద్యమాలు చేపట్టి అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని ప్రజా క్షేత్రంలో ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఈ క్రమంలో కమిటీల్లో తనకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం సరైంది కాదని కోమటిరెడ్డి ప్రశ్నించినట్లు సమాచారం. ఎట్టకేలకు కాంగ్రెస్ పెద్దలు ఆయనను బుజ్జగించి నచ్చజెప్పారు. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జరగబోయే ఎన్నికల్లో గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇచ్చి అధికారం చేజిక్కించుకునేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళికతో ఎన్నికల రంగంలోకి దూకనుంది.

# వణికిస్తున్న వైద్యం

ముదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రం వచ్చాక తమ బ్రతుకులు మారతాయని ఆశించిన పల్లె జనానికి నేటికి సరైన వైద్య సదుపాయం లేక అవస్థలు పడుతున్నారు.

## గ్రామీణ వైద్యులే దిక్కు

రోగం వచ్చిందని గ్రామీణ వైద్యుల దగ్గరకు వెళ్తే రోగం ఒక్కటైతే మందు బిల్ల మరోటి ఇస్తూ రోగుల పాలిట యమకింకరులుగా మారారు. కొందరు గ్రామీణ వైద్యులు తీరా వైద్యం వికటించి రోగి ప్రాణాలు మీదకు రావడంతో హుటాహుటిన ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లాల్సింది రోగులకు సూచనలు ఇస్తున్నారు. ఇదే మని అడిగితే రోగం ముదిరిన తరువాత తమ దగ్గరకు వస్తే మీమేం చేస్తామని అంటున్నారని కొందరు రోగులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళే అక్కడ సరైన సమయంలో డాక్టర్స్ అందుబాటులో లేకపోవడంతో గ్రామీణ వైద్యులను ఆశ్రయిస్తే పరిస్థితి ఇలా తయారైందని రోగులు గగ్గోలు పెడుతున్నారు. రోజురోజుకు ఏజెన్సీ ప్రాంతంలో గ్రామీణ వైద్యులు ఆగడాలు శృతిమించుతున్న సంబంధిత వైద్యశాఖ వీరి పట్ల ఉదాశీనతంగా వ్యవహరించడం పట్ల లోపాయికార ఒప్పందాలు ఉన్నాయని విమర్శలు బహిరంగంగా వ్యక్తమవుతున్నాయి.

## జ్వరం ఏదైనా ఖరీదైన వైద్యం ..

రోగం వచ్చిందని గ్రామీణ వైద్యులను సంప్రదిస్తే తప్పని సరిగా టెస్టులు చేయించుకోవాలని ప్రస్తుతం డెంగ్యూ జ్వరాలు వైరల్ ఫీవర్స్ అధికంగా ఉన్నాయని డెంగీ టెస్టు తప్పనిసరిగా చేయించాలని సూచిస్తున్నారు. తీరా టెస్టులు చేయించాక వైరల్ ఫీవర్స్ అని కొందరు డెంగీ అని కొందరు వైద్య చికిత్సలు నిర్వహిస్తున్నారు. రెండు, మూడు రోజులు తమ దగ్గర ఉంచుకొని చికిత్సలు చేసినా ఫలితం లేకపోవడంతో ప్రైవేటు వైద్యుల దగ్గరకు వెళ్ళాల్సిందిగా సూచనలు చేస్తున్నారు. ఇదే మని అడిగితే రోగం ముదిరిన తరువాత తమ దగ్గరకు వస్తే ఎలా అని ఎదురుదడికి దిగుతున్నారు. చేసేది ఏమీ లేక ఇంట్లో ఉన్న గొడ్డుమీద సామాగ్రిని అమ్ముకుని పట్టణ ప్రాంతంలోని వైద్యశాలలకు పరుగులు పెడుతున్నారు. అయితే ఇక్కడ ఇంకో విషయం స్పష్టంగా చెప్పాలని, గ్రామీణ వైద్యులు కొందరు పట్టణ ప్రాంతంలోని ప్రైవేటు వైద్యులతో ముందస్తుగా చేసుకున్న ఒప్పందం మేరకు తమ దగ్గరకు వచ్చే రోగులకు వాళ్ళ దగ్గరకు పంపుతూ కమీషన్ ఆర్ఎంపీలుగా కూడా అవతారం ఎత్తుతున్నారు. ఇక్కడ రోగుల నుండి చికిత్సలు టెస్టులు రూపంలో వసూలు చేసిందే కాకుండా పట్టణ ప్రాంతంలోని వైద్యశాలల ద్వారా రోగుల నుండి పైసలు వసూలు చేస్తూ నయా వసూళ్ళ రాజాలు మారారు. గ్రామీణ వైద్యులు వీరి దందా కార్పొరేట్ హస్పిటల్‌కు ఏ మాత్రం తీసిపోని విధంగా తయారైంది.

## కాసులు కురిస్తున్న లాబ్ సెంటర్

గ్రామీణ వైద్యులతో ముందుగానే చేసుకున్న ఒప్పందం ప్రకారం తలా పాపం తిలా పిరికెడు అన్న సమెతకు ఏ మాత్రం తీసిపోని విదంగా గ్రామీణ వైద్యులు ల్యాబ్ సెంటర్‌ల నిర్వహకుల మధ్య ముందస్తు ఒప్పందాలు ఉన్నాయి. జ్వరం వచ్చిందని గ్రామీణ వైద్యుడిని సంప్రదిస్తే డెంగీ, మలేరియా, టైఫాయిడ్, సిబీపీ వంటి టెస్టులు రాస్తున్నారు. ఒక్కో టెస్టుకు ఒక్కో రేటు కేటాయించారు. ఉదాహరణకు డెంగీ టెస్టు రూ.1200 రోగి నుండి వసూలు చేస్తున్నారు. ఇందులో రూ.600 ల్యాబ్ నిర్వహకుడికి, మరో రూ.600లు గ్రామీణ వైద్యుడు తీసుకుంటున్నారు. ఎటువంటి టెస్టులైనా సరే నీకు సగం .. నాకు సగం అన్న నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తున్నారు.

## మంచం పట్టిన పల్లెలు

జిల్లాలో గ్రామీణ ప్రాంత ప్రజలు మంచానికే పరిమితం అవుతున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో పాటు ఇటీవల వచ్చిన గోదావరి వరదల కారణంగా ఎక్కడ చూసిన ప్రజలు అనారోగ్యంతో పాలవుతున్నారు. ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షలా మారడంతో ఇదే అదునుగా భావించిన గ్రామీణ వైద్యశాల ఆగడాలకు అంతే లేకుండా పోతుంది. ఇంత జరుగుతున్న వైద్యశాఖ నిమ్మకునీరెత్తినట్లు ప్రదర్శచడంతో ప్రజలకు ప్రభుత్వం వైద్యం, నమ్మకం లేకుండా పోతుంది. ప్రతికల్లో వార్తలు వచ్చినప్పుడు హడావుడిగా అరకొర వైద్యశిభిరాలు ఏర్పాటు చేసి పేపర్లలో వార్తలు రాయించుకుని అట్టి క్లిప్పింగులను ఉన్నతాధికారులకు పంపించి మమా అనిపిస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

## అందుబాటులోని ప్రభుత్వ వైద్యం

వైద్యశాలలు ఉన్న అవి ఏ మాత్రం ప్రజలకు అందుబాటులో ఉండటం లేదు. 24 గంటల వైద్యశాల, ప్రాథమిక వైద్యశాలలు ఉన్నాయి. అక్కడ సరైన మందులు, టెస్టులు అందుబాటులో లేవని రోగులు ఆరోపిస్తు న్నారు. వైద్యులు సైతం అందుబాటులో ఉండటంలేని వైద్యం కోసం వచ్చే రోగులను పట్టణ వైద్యశాలకు సిఫార్సు చేస్తున్నట్లు సమాచారం.

## పరిమితికి మించి వైద్యం

గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్సలు నిర్వహించాలని వైద్యశాఖ అధికారులు చెప్తున్నా వీరు మాత్రం తమ పరిధికి మించి వైద్య చికిత్సలు నిర్వహిస్తు న్నారు. ఎంతో కష్టపడి వైద్య విద్యచేపట్టి ఐదేళ్ల తర్వాత పట్టాపుచ్చుకున్న డాక్టర్ కూడా వీరి ముందు దిగదుడుపే. గుట్టుచప్పుడు కాకుండా అభార్షన్ చేస్తారు. డెంగ్యూ, మలేరియా, టైఫైడ్ వంటి ప్రాణాంతక మైన వ్యాధులకు చికిత్సలు నిర్వహిస్తున్న వైద్యశాఖ ఉన్నతాధికారులు ఎందుకు పట్టించు కోవడంలేదని ఏజెన్సీ ప్రజానికంలో ఉత్పన్నమవుతున్న ప్రశ్న. పత్రికలో వార్తలు వచ్చినప్పుడు హడావుడిగా దాడులు నిర్వహించి ఆపై వారితో లోపాయికార ఒప్పందాలు చేసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇకనైన వైద్యశాఖ ఉన్నతాధికారులు గ్రామీణ ప్రాంతాలలో హెచ్చుమీరుతున్న ఆర్ఎంపిల ఆగడాలకు అడ్డుకట్ట వేసి ప్రజా ఆరోగ్యం పట్ల ప్రత్యేక చొరవతీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాల్సిందిగా గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# సాంప్రదాయానికి ప్రతీక పండుగలు

**-రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్**



**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** సాంప్రదాయానికి ప్రతీక పండుగలు అని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. గురువారం మిర్యాలగూడ యాదవ సంఘం అధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ యాదవ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. కృష్ణాష్టమి సందర్భంగా జరిపే ఉట్లు కొట్టే వేడుకలో కుండ చీకటికి ప్రతీక అయితే అందులో వేసే నెయ్యి, వెన్న, పాలు, పెరుగు, వెలుగు జ్ఞానానికి ప్రతీక అని పేర్కొన్నారు. అనంతరం ఉట్టిని గంగుల బిక్షంయాదవ్ కొట్టారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్‌యాదవ్, గొర్రెలు, మేకల పెంపకందారుల సమాఖ్య రాష్ట్ర చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, యువమోర్చా జాతీయ నాయకులు కొంపల్లి శ్రీనివాస్‌యాదవ్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల యాదన్నయాదవ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, సర్నాల వెంకయ్య, గుడిపాటి కోటయ్యయాదవ్, పగిడి రామలింగయ్య, మట్టపల్లి సైదులుయాదవ్, బచ్చు మహేష్, జంగా లక్ష్మణ్‌యాదవ్, పొదిల వెంకన్నయాదవ్, రాష్ట్ర విద్యావంతుల వేదిక కో-కన్వీనర్ డాక్టర్ రమాదేవివెంకట్‌యాదవ్, డాక్టర్ పాతకోటి స్పందన, అర్వ అశోక్‌యాదవ్, జాన్నలగడ్డ సాయి, చిమట శ్రీనివాస్‌యాదవ్, ఎర్రయ్య,యాదవ్, దారం మల్లేష్, బొడ్డు కిశోర్, జక్కల యల్లయ్యయాదవ్, చిలకల మురళియాదవ్, సాయిలుయాదవ్, లింగయ్య, మురళీ, అంజీ, రామాంజనేయులు, సర్పంచులు శంకర్, అశోక్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో భారీ ఎత్తున యాదవులు ర్యాలీ నిర్వహించారు. పలువురు యాదవులు చేసిన నృత్యాలు అకట్టుకున్నాయి.



# తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక బోనాలు

**ఎమ్మెల్యే రవీంద్రకుమార్**



**దేవరకొండ,7సెప్టెంబర్,ప్రభాతవార్త:** తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగ అని దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని 2వ వార్డులో బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతలను తమ ఇంటి ఆడపడుచుగా భావించి పూజించే విశిష్ట సాంప్రదాయం కేవలం తెలంగాణకే సొంతమన్నారు.అమ్మవార్లు తమ ఇంటికి వస్తారని ప్రజలు విశ్వసిస్తారని అన్నారు. అభివృధినద వ్యాపారంలో దేవరకొండ దూసుకుపోతుందని వెల్లడించారు.ప్రజలు ఆయురారోగ్యాలతో ,అష్టైశ్వర్యాలతో ,పాడి పంటలతో తులతూగేలా దీవించాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమలరాజు, స్థానిక కౌన్సిలర్ పల్లెపు అశోక్, తౌఫిక్‌ఖాద్రి, ఇలియస్, పొట్ట మురళి,బొడ్డుపల్లి కృష్ణ, జమిర్ ,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# 272వ రోజుకు చేరిన రిలే నిరహార దీక్షలు

పెద్దవూర, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):




పులిచర్ల మండల సాధన సమితి జేఏసీ ఆధ్వర్యంలో గురువారం పర్వేదుల, ఉట్లపల్లి, పులిచర్ల జేఏసీ నాయకులు, ఆయా గ్రామ ప్రజలు కలిసి చేసిన 272వ రోజుకు రిలే నిరహార దీక్షలు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ నాయకులు దేవసాని శ్రీనివాస్‌రెడ్డి, దేవసాని పుల్లారెడ్డి, గుండెబోయిన లక్ష్మయ్య, ఖమ్మంపాటి నాగేశం, బొడ్డుపల్ల వెంకటయ్య, బొడ్డుపల్లి రామలింగం, వాసుదేవుల సత్తిరెడ్డి, తొడిమ మల్లారెడ్డి, పర్వేదుల మహేష్, మలిగిరెడ్డి బుచ్చిరెడ్డి, గుజ చంద్రారెడ్డి, గుజ లక్ష్మారెడ్డి, బుడిగపాక సత్యనారాయణ, బొడ్డుపల్లి వెంకన్న, బొడ్డుపల్లి సత్యనారి, కామిశెట్టి లింగయ్య, బీరవల్లి వెంకటరెడ్డి, ఊట్కూర్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ముగ్గుల పోటీలు

మునగాల, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త



ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో మండల సమైక్య అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ నాగెల్లి నగేష్ ఆధ్వర్యంలో గురువారం మండల స్థాయి ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామంలో ప్రజలకు ఓటు హక్కు ఆవశ్యకతను వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఈ నెల 19వ తేదీలోపు నూతన ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఓటర్ జాబితాలో తప్పులు ఉంటే సరిచూసుకోవాలన్నారు. ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదన్నారు. సరైన నాయకుడిని ఎన్నుకునేందుకు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుతి కలకోవ గ్రామానికి చెందిన పూజ, ద్వితీయ బహుమతి మండల కేంద్రానికి చెందిన ఎల్. స్పందన, మూడవ బహుమతి నారాయణగూడెం గ్రామానికి చెందిన కృష్ణవేణిలు గెలుపొందగా వారికి నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాధారెడ్డి, విబికెలు, బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# యువజన సంఘాలకు క్రీడా కిట్ల పంపిణీ

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త



రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని గిఫ్ట్ పర్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తనయుడు కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి మండలంలోని సర్వేల్, గుజ్జ, మల్లారెడ్డిగూడెం, కోతులాపురం, నారాయణపురం గ్రామాల్లోని సుమారు వంద యువజన సంఘాలకు సమకూర్చిన స్పోర్ట్స్ కిట్స్‌ను గురువారం ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ జక్కిడి జంగారెడ్డి, పల్లె గోవర్ధన్‌రెడ్డి, భానుమతి, వెంకటేశం, కత్తుల లక్ష్మయ్య, జైపాల్‌రెడ్డి, లారీ భిక్షం, జక్కిడి యాదిరెడ్డి, ఎడ్ల సత్తయ్య, బొడ్డుపల్లి గాలయ్య, చింతకింది ఉష, మన్నె ఇంద్రసేనారెడ్డి, నలపరాజు రమేష్, ఆడెపు సురేష్, సంద శ్రీకాత్, చందు, లింగస్వామి, గుండమల్ల కిరణ్, అరవింద్ తదితరులున్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము

బీబీనగర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలను నెమరువేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2010-11 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం నిర్వహించారు. 11 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకేచోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నర్రే ప్రవీణ్, కడెం శివలింగం, ఆరుముళ్ల రమేష్, ఉపేందర్, శంకర్, రాజు, సాయి, స్వామి, ప్రశాంత్, రమేష్, రాజు, వసుందర, శ్రీలత, మౌనిక, స్వప్న, భవిత, రమ, మనిషా, స్రవంతి తదితరులున్నారు.

# బీబీనగర్‌లో మేరా మాటీ..మేరా దేశ్

బీబీనగర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం జియాపల్లి తండా, జియాపల్లి, రాయరావుపేట గ్రామాల్లో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ప్రధాని మోడీ ఢిల్లీలో చేపడుతున్న స్వాతంత్ర్య ఆర్మీ జవాన్లకు, అమరవీరులకు స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేస్తూ ఆర్మీ వీరుల స్మృతివనం , అమృతతవాటికల నిర్మాణం కోసం చేపట్టిన మేరీ మాటీ.. మేరా దేశ్ కార్యక్రమంలో దేశ ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, రాజేందర్, యూత్ అధ్యక్షులు సంగీతం చంద్రమౌళి, మెట్టు వినోద్, నాశబోయిన సాయి, సందీప్, శ్రీశైలం, సత్యనారాయణ, రాజు, శివ, సురేష్, రమేష్, వెంకటేశం, అరుణ్, చింటు, ప్రేమ్, ఉపేందర్, వికాస్, ప్రకాష్, లోకేష్, విజయ్, కల్యాణ్, తరుణ్, మహిపాల్, పవన్, జయందర్, కృష్ణ, శ్యామ్, బాలరాజు, దయాకర్, పెంటయ్య తదితరులున్నారు.

# చౌటుప్పల్‌లో మేరీ మాటీ.. మేరా దేశ్

చౌటుప్పల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 9,19వ వార్డుల్లో బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎల్లగిరి గ్రామాల్లో మేరి మాటీ.. మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా బిజెపి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి మట్టి సేకరించారు. సేకరించిన మట్టిని దేశ రక్షణ కోసం పోరాటం చేసిన వీర జవానులకు గుర్తుగా ఆజాద్ అమృత్ మహోత్సవంలో ముగింపు సందర్భంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్, మండల, మున్సిపల్ అధ్యక్షులు రిక్కల సుధాకర్‌రెడ్డి, వెంకటేశం, రాష్ట్ర నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, భిక్షమాచారి, కాసుల వెంకటేశం, కొండూరు దుర్గయ్య, బడుగు కృష్ణ, రాజపేట అశోక్, గుర్రం రవీందర్, మలిగె శ్రీశైలం, బుద్ద సురేష్, కృష్ణ, లింగస్వామి, మల్లేశం, శంకర్, తడక సురేఖ, మలిగె వనజ, మలిగె దేవేందర్, మహేష్, ఊడుగు యాదయ్య, మల్లేశం, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, బాలగోని లింగస్వామి, సహదేవ్, బస్వారెడ్డి, మల్లేశం, లింగస్వామి, అర్థం వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని ఎమ్మెల్సీకి వినతి పత్రం

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 7:



జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డికి ఎమ్ఆర్‌పిఎస్ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 22 వరకు జరగబోయే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును చట్టబద్దత కల్పించేలా కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో అఖిల పక్ష నాయకులను ఢిల్లీకి తీసుకెళ్లి వర్గీకరణ ప్రయత్నం చేయాలని వినతి పత్రంలో కోరారు. బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీని ఇప్పటికైనా నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అనుముల మండల ఇన్‌చార్జ్ గార్లపాటి ప్రసాద్‌నాయక్, కోటరాజు మాదిగ, సూర్యమాదిగ, నాగరాజు, ప్రసాద్, సూరయ్య, అఖిల్, విజయ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జైవీర్‌రెడ్డి

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 7:



హాలియాలో యాదవ సంఘం అధ్వర్యంలో గురువారం నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించుకునే పండగను హాలియాలో యాదవ సోదరులు ఇంత ఘనంగా నిర్వహించడం ఆనందాయకమన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన చిట్యాల

చిట్యాల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



చిట్యాల మున్సిపాలిటీలో గురువారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. పసుపు కుంకుమలతో ముస్తాబు చేసిన మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా యువకులు డప్పుచప్పుల మధ్య నాట్యం చేస్తూ ఉత్సాహపరిచారు. కొంత మంది మహిళలు ద్విచక్రవాహనంపై, కార్లలో బోనాలన్ని ఎత్తుకుంటూ వెళ్తుండగా ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

# మండలంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

మునగాల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మునగాల, చుట్టుపక్కల గ్రామాల్లో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉట్లు కొట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఉట్ల కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. కృష్ణాష్టమి వేడుకల ప్రాధాన్యతను తెలియజేశారు. మండలంలోని మునగాల, బరాఖత్‌గూడెం, తాడ్వాయి, రేపాల, ఆకుపాముల, కలకోవ, కొక్కిరేణి, జగన్నాధపురం తదితర గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

*నడిగూడెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త*



పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని కేశవాపురం, కరివిరాల గ్రామాలలో గురువారం 46 మంది లబ్దిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. పేదల పక్షపాతి సీఎం కెసిఆర్ అన్నారు. పేదలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న క్రమంలో ముఖ్య మంత్రి కెసిఆర్ ఇళ్ల పట్టాలు మంజూరు చేసి వారి ఇబ్బందులను తీర్చారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం పూనుకుందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, ఆర్డివో సూర్యనారాయణ, సింగిల్‌విండో చైర్మన్ గోసుల రాజేష్, సర్పంచ్‌లు కలకొండ పుల్లమ్మ, దేవబత్తిని వెంకటనర్సయ్య, ఎంపిటిసి రణబోతు రమాదేవి, ఉపసర్పంచ్ కృష్ణ, టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాసరెడ్డి, పాలడుగు ప్రసాద్, పాతకొట్ల నాగేశ్వరరావు, మార్తి ఉపేందర్, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపిడివో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, ఆర్ఐ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్‌గ్రేషియా మంజూరుకు కృషి

*నడిగూడెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త*



మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మొక్క సత్యనారాయణ గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. గురువారం భాదితుడిని కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కెఎల్ఎన్ ప్రసాద్ పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 15 వేలు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు పంపి మంజూరు చేయించి ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు మొక్కా గురుమూర్తి, వీరబాబు, రామనాథం, వెంకటేశ్వర్లు, ప్రదీప్, సతీష్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధరలను నియంత్రించడంలో పాలకులు విఫలం

*నడిగూడెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త*




పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు గురువారం స్థానిక ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య పరిష్కారంలో పాలకులు విఫల మయ్యారన్నారు. సామాన్యుల నడ్డి విరిచేలా నిత్యావసర వస్తువుల ధరలు పెంచారన్నారు. కార్పోరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేస్తున్నారని, రైతులకు రుణమాఫీ చేయడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొరట్ల శ్రీనివాస్, బీరవెల్లి సుధాకర్‌రెడ్డి, ఎస్‌కె మస్తాన్, అనంతుల కృష్ణయ్య, వల్లపు శ్రీనివాస్, వీరయ్య, పాపులు, సైదులు, ఉపేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## మొండితోక బాలయ్య మృతి కుటుంబానికి తీరని లోటు

*అనంతగిరి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త*



మొండితోక బాలయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటని తెలంగాణ బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లెబోయిన అంజియాదవ్ అన్నారు. మండల పరిధిలోని వసంతాపురం గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన బాలయ్య పార్ధివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి దహన ఖర్చుల నిమిత్తం వారి కుటుంబానికి తక్షణ సాయంగా రూ. 5 వేలు నగదు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటని, కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోతే ఆ కుటుంబం పరిస్థితి ఎలా ఉంటుందో తనకు తెలుసునన్నారు. ఈ సందర్బంగా కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంఘం నాయకులు కతిమాల వెంకన్న, మొక్క రమేష్, మొండితోక బాబు, రాములు, నెమ్మాది నాగేశ్వరరావు, నెమ్మాది శ్రీను, మొండితోక వెంకటేశ్వర్లు, ప్రవీణ్, బాబు తదితరులు ఉన్నారు.

## బాలయ్య కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

*అనంతగిరి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త*



మొండితోక బాలయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటని గుండు సురేష్, ఇరుగు సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని వసంతాపురం గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన బాలయ్య పార్ధివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం వారు మాట్లాడుతూ బాలయ్య మరణం వారి కుటుంబానికి, కార్మిక సంఘానికి తీరని లోటని, కుటుంబంలో పెద్ద దిక్కు కోల్పోతే ఆ కుటుంబం పరిస్థితి ఎలా ఉంటుందో తెలిసిన వ్యక్తులమని బాలయ్య కుటుంబం అత్యంత నిరుపేద కుటుంబమన్నారు. వారి కుటుంబాని ్న ఆదుకోవాలి ్సన భాద్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. అనంతరం వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి కార్మిక సంఘం తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దహన సంస్కారాల నిమిత్తం రూ. 10 వేలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్మిక కుటుంబానికి రూ. 5 లక్షల ఇన్స్యూరెన్స్ ఇసా ్తమని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. వెంటనే ప్రభుత్వం అమలు చేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వారి వెంట వివిధ గ్రామపంచాయితీల కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

*నడిగూడెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త*



మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో లేబర్ కార్డు ఉన్న భవన నిర్మాణ రంగ కార్మికులకు హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ కలకొండ పుల్లమ్మ శిబిరాన్ని ప్రారంభించారు. 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేశారు. గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌సీ సెంటర్ నిర్వాహకులు మేకల నాగరాజు, పంచాయితీ కార్యదర్శి ఉపేందర్, సీఎస్‌సి జిల్లా కోఆర్డినేటర్ తారక్, రమేష్‌చంద్ర, నాగలక్ష్మి, శ్రీను, ఉపేందర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

*కోదాడ టౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త*



అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకునే విధంగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ మెప్మా విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఆర్‌పిలు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా పలువురు మున్సిపల్ ఉద్యోగులు మాట్లాడుతూ ఓటు హకు ్కపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కలి ్పంచేందుకే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఈవో వెంకన్న, మేనేజర్ రాబిన్, సిఎల్‌ఆర్‌పిలు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా కృష్ణాష్టమి వేడుకలు

*కోదాడ రూరల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త*



కోదాడ పట్టణంలోని మాస్టర్ మైండ్ పాఠశాలలో గురువారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలతో చూపరులను అలరించారు. అనంతరం పాఠశాలల్లో ఉట్లు కొట్టే కార్యక్రమంతో పాటు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ పొట్ట రమేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు పండుగల ప్రాధాన్యతను తెలుసుకోవాలన్నారు. శ్రీకృష్ణుని లీలలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత శ్రీనివాస్, ప్రమోద్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

*నడిగూడెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీ కోదండరామసా ్వమి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉట్లు కొట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. కృష్ణాష్టమి వేడుకల ప్రాధాన్యతను తెలియజేశారు. మండలంలోని రామాపురం, ఎఖ్లాస్ ఖానపేట, తెల ్లబెల్లి, రత్నవరం, సిరిపురం, వల్లాపురం తదితర గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. నడిగూడెం ఎస్‌విఆర్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్నారులు వేసిన కృష్ణుడు, గోపికల వేషధారణ ఆకట్టుకుంది. ఉట్లు కొట్టి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాసాని ఉపేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు గొర్ల యూనిట్ల పంపిణీ

మోటకొండూరు ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామంలో 33 మంది లబ్ధిదారులకు గురువారం కేసీఆర్ గొర్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చామకూర అమరేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ చెప్పరి మొగులయ్య, గొల్ల కురుమ కుటుంబ సభ్యులు దడిగా అంజయ్య, కురుమ సంఘం అధ్యక్షుడు దడిగ పరుశరాములు, సిహెచ్.రాజయ్య, కొమురయ్య, బుగ్గ యాదగిరి, గవ్వల కిషోర్, దడిగ సిద్ధులు, బడికే బాబు, వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ చెట్‌పల్లి సుధాకర్ తండ్రి గుండెపోటుకు గురై కరీంనగర్‌లో చికిత్స పొందుతూ నిన్న రాత్రి మరణించగా వారి కుటుంబ సభ్యులను వారి స్వగృహంలో గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్‌లు క్యాదాసు నవీన్,బొడ్ల జగదీష్,అడువాల జ్యోతి లక్ష్మణ్,నాయకులు దావ సురేష్,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు,నాయకులు గౌరి శ్రీనివాస్,ఓల్లాల గంగాధర్,అరవింద్,రవి,ఏనుగుల రాజు,గౌస్,కావేటి నవీన్,తదితరులు ఉన్నారు.

## జగిత్యాల బిజెపి అభ్యర్థిగా అనుమల్ల కృష్ణహరి ధరఖాస్తు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా రాష్ట్ర బిజెపి కార్యాలయంలో గురువారం బిజెపి నాయకులు,జగిత్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణహరి ధరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఈ సారి బిజెపి ప్రభుత్వం ద్వారా మాత్రమే సాధ్యమని,బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని అన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కృష్ణాష్టమి పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని జంబి గద్దె,అంగడి,పోచవ మ్మవాడ,పురానిపేట్,విద్యానగర్,కృష్ణానగర్ తదితర ప్రాంతాల్లో కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు,కృష్ణుడు,గోపిక వేషదారణలతో అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉట్టికొట్టడం ఆకర్షణగా నిలిచింది.తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకర్షించాయి.

# పేద ప్రజలకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,7సెప్టెంబర్,ప్రభాతవార్త:

పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఏ పల్లి మండలానికి చెందిన 57మందికి రూ.57లక్షలు, చందంపేట మండలాలనికి చెందిన 5గురికి రూ.5లక్షల రూపాయల చెక్కులను, చీరలను ఎమ్మెల్యే పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంఅని ,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని , వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆడబిడ్డ వివాహానికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుని అండగా నిలుస్తుందని, అదేవిదంగా కెసిఆర్ కిట్ అంగన్వాడీల ద్వారా పోషకాహారం అందిస్తున్నట్లు తెలిపారు.పేదకుటుంబాలకు కెసిఆర్ అండగా నిలిచారన్నారు.ఈ కార్య



క్రమంలో ఎంపిపి వంగల ప్రతాప్‌రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ వెల్లగురి వల్లపురెడ్డి, అర్వపల్లి నర్సింహ, రమావత్ చందు, గుండాల శ్రీనివాస్ యాదవ్, తహ సీల్దార్ శ్రీనివాస్‌రావు, శ్రీను, స్వామి, కిషన్,రవి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిల ఆత్మహత్యకు కారకులైనవారిని కఠినంగా శిక్షించాలి

.... వంగూరి వెంకటేశ్వర్లు

దేవరకొండ,7సెప్టెంబర్,ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉమెన్స్ డిగ్రీ సంక్షేమ హాస్టల్ విద్యార్థినిల హత్యకు కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వంగూరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ దేవరకొండ నియోజకవర్గ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఉమెన్స్ డిగ్రీ సంక్షేమ హాస్టల్‌నందు ఇద్దరు విద్యార్థినీలు పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారని,సమగ్ర విచారణ చేపట్టి ఇందుకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు.సామాజిక మాధ్యమాల్లో వారి ఫోటోలు అశ్లీలంగా పెట్టడంతో మనోవేధనకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డారని, ఈ ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని , దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.అనంతరం నూతన జిల్లా అధ్యక్షుడుగా కలమూరి పరశురాంను ఎన్నిక ఎన్నిక చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మహ్మద్ సొబాన్, డివిజన్ నాయకులు వడ్య రాజేష్ నాయక్, గగులోతు బాలాజి నాయక్, దేవరకొండ మండల అధ్యక్షులు మాసరం ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి,7సెప్టెంబర్,ప్రభాతవార్త:

మండలంలోని తీదేడే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాదగోని లచ్చయ్య,యాదమ్మల కుమారుడు బిఆర్ఎస్ యువజన నాయకులు మాదగోని ఆంజనేయులు నాగమణి వివాహ మహోత్సవానికి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు , దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గురువారం హజరై వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, చింతపల్లి మండల జెడ్పీటిసి



కంకణా ప్రవీణ వెంకట్‌రెడ్డి, ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి,చింతపల్లి మంవడల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తీదేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

నార్కట్‌పల్లి,సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

లోకాలను ఏలే పిల్లనగ్రోవి ధారి నల్లనయ్య పుట్టిన రోజును వైష్ణవులు ముఖ్యంగా కృష్ణ భక్తులు శ్రీ కృష్ణ జన్మాష్టమిని ఘనంగా జరుపు కుంటారు. గురువారం శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా మండలంలోని అన్ని ఆలయాలలో, మరియు యాదవుల ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.మండలంలోని ప్రసిద్ధ వైష్ణవ క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో వేణుగోపాలుని నిజాభిషేకములు, సుదర్శన హోమం, ఉట్లోత్సవం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.శ్రీ కృష్ణుని వేశధారణతో అందరినీ అలరించారు. నార్కట్ పల్లిలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో, చెర్వుగట్టులోని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల కేంద్రంలోని వాసవీ భవన్‌లో త్రైత సిద్ధాంత ఇందూ జ్ఞాన బోధ సమితి ఆధ్వర్యంలో 11 రోజుల కృష్ణాష్టమి వేడుకలలో రెండవ రోజు పూజాకార్యక్రమాలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో స్వామి వారిని పూజించారు.


## దిగివచ్చిన విద్యుత్ శాఖ

మోటకొండూర్ ప్రభాతవార్త:

గత నెల 31న మోటకొండూర్ మండలానికి చెందిన రైతు విద్యాధర్ రెడ్డి 3 గంటల కరెంట్ ఇస్తున్నారని ఫోన్ ద్వారా మెసేజ్ రైతు పంపిన సమస్యకు సమాధానం చూపిన భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రైతుల పరిస్థితి చూసి ప్రెస్ మీట్ పెట్టి అల్టిమేటం ఇచ్చిన ఎంపీ కోమటిరెడ్డి, వెంకట్‌రెడ్డి కరెంట్‌ను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అందుకు స్పందించి దిగివచ్చిన విద్యుత్ శాఖ 4వ తేదీ నుండి తిరిగి 15 గంటలు పునరుద్ధరించి విద్యుత్ శాఖ రైతు విద్యాధర్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు రావి నారాయణరెడ్డి

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



కామ్రేడ్ రావి నారాయణరెడ్డి 32వ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు మండల సమితి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యాస బుచ్చిరెడ్డి అధ్యక్షతన సభ నిర్వహించారు. ముఖ్య అతిధులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీ నరసయ్యలు పాల్గొని మాట్లాడుతూ.. రావి నారాయణరెడ్డి ఆనాడు రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి దున్నేవానికి భూమి కావాలని వందలాది ఎకరాల భూములను పంచిన చరిత్ర రావి నారాయణరెడ్డికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి జల్ది రాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మారుపాక వెంకటేష్, జక్క దయాకర్ రెడ్డి, సోలిపురం లింగా రెడ్డి, సుల్తాన్ పురుషోత్తం, లాల్ రెడ్డి, ఆంజనేయులు కూరెళ్ళ మచ్చ గిరి, ఎండి నయీమ్, పంజాల ఆంజనేయులు, భాషబోయిన జన్నయ్య, మారుపాక సోమయ్య, బత్తిని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధరల అదుపులో నిరుద్యోగ సమస్య పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**ముదిరెడ్డిసుధాకర్‌రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి**

**సిపిఎం ఆధ్వర్యంలో నల్లగొండలో నిరసన ప్రదర్శన**

నల్లగొండ టౌన్, సెప్టెంబర్ 7, (ప్రభాతవార్త):
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలు నియంత్రించడంలో ప్రభుత్వ రంగంలో ఖాళీలను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో ఘోరంగా విఫలం చెందాయని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర రెడ్డి ఆరోపించారు. సిపిఎం కేంద్ర పార్టీ పిలుపుమేరకు నల్లగొండలో స్థానిక సుభాష్ విగ్రహం నుండి పెద్ద గడియారం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిత్యావసర వస్తువుల ధరలు గ్యాస్ పెట్రోల్ ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పెరిగాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు నల్లధనం వెలికితీత ధరలు నియంత్రణ అనే అంశాలు ఎక్కడ అమలు కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలైన ఇండ్లు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, మూడెకరాల భూమి ఇతర పథకాలు అర్హత ఉన్న ప్రజలందరికి అందలేదని అన్నారు. ప్రజల సమస్యలు గాలికొదిలేసి సనాతన ధర్మం అంటూ ఇండియా భారత్ అంటూ మతం కులం వాటిపైనే కేంద్రీకరిస్తూ ఘర్షణలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈనిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సతనతయ్య, తుమ్మల పద్మ, గంజిమురళీధర్, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, నాయకులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, గాదె నర్సింహ, పాక లింగయ్య, సలివోజు సైదాచారి, జిల్లా అంజయ్య,కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# పోషకాల లోపాన్ని నివారించేందుకు పడిఎస్ ద్వారా ఫోర్టిఫైడ్ బియ్యం

**బిఎస్‌సి నల్లగొండ మేనేజర్ గోవర్ధన్**

నల్లగొండ టౌన్ సెప్టెంబర్ 7, (ప్రభాతవార్త):
పోషకాల లోపాన్ని నివారించేందుకు పిడిఎస్ ద్వారా ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేస్తున్నట్లు బిఎస్‌పి డిపో మేనేజర్ గోవర్ధన్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎఫ్‌సిఐ గోదాంలో అవుట్ రిచ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎఫ్‌సిఐ కార్యకలాపాలను పౌరులలో ప్రచారం చేసేందుకు ఈ తరహా ఔట్‌రీచ్ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బియ్యం సేకరణ, నిల్వ తదితర విషయాలలో ఎఫ్‌సిఐ ద్వారా అవలంబిస్తున్న వివిధ ఉత్తమ పద్ధతులు గురించి మీడియాకు వివరించారు. ఎఫ్‌సిఐ డిపో ఆన్‌లైన్ సిస్టమ్ రోజువారీ కార్యకలాపాల్లో పారదర్శకత ఖచ్చితత్వాన్ని ప్రోత్సహించడానికి అమలు చేయబడుతోందని పేర్కొన్నారు. జనవరి 2023నుండి నేటి వరకు 1,00,759 మెట్రిక్ టన్నుల బలవర్ధక బియ్యాన్ని సేకరించి నల్లగొండ డివిజన్ అద్భుతమైన పనితీరును కనబరుస్తుందని అన్నారు. 1,38,372 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని దేశంలోని వివిధ ప్రాంతాలకు అక్కడి ప్రజల అవసరాలను తీర్చడానికి పంపుతున్నట్లు తెలిపారు. క్యూసిమేనేజర్ రామారావు నాయక్, డిపో మేనేజర్ కైజర్ అలీలు మాట్లాడుతూ శాస్త్రీయ నిల్వ,సేకరణ సాంకేతికతలను గురించి సరుకును అంగీకరించే ప్రక్రియ, తదుపరి విధానాలను వివరించారు. కోవిడ్ వ్యాప్తి చెందినప్పటి నుండి భారత ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన కింద బేస్ ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, జయకుమార్, భవిత్, పిఆర్ఓ సతీష్‌రెడ్డి, దిలీప్ రాఘవేంద్ర వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థతం కోసం దరఖాస్తు

గుర్రంపోడ్, సెప్టెంబర్ 7, (ప్రభాతవార్త):




భారతీయ జనతా పార్టీ నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థతం కోసం తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు మునుకుంట్ల రాజేష్‌రెడ్డి ధరఖాస్తు చేసుకున్నారు. గుర్రంపోడ్ మండల మక్కాపల్లి గ్రామానికిచెందిన మునుకుంట్ల రాజేష్‌రెడ్డి తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంక్షేమ సంఘాన్ని స్థాపించి ప్రైవేట్ ఉద్యోగులందరినీ ఏకంచేసి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీలో తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి 2019లో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. దుబ్బాక ఎన్నికల్లో మరియు జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో హుజురాబాద్ ఎన్నికల్లో పనిచేయడం జరిగింది. భారతీయ జనతాపార్టీ నిర్వహించిన ప్రజా సంగ్రామ యాత్రలో మీడియా విభాగంలో పనిచేసిన రాజేష్‌రెడ్డి ప్రైవేట్ ఉద్యోగుల్ని భారతీయ జనతాపార్టీ వైపు మళ్లించడంలో కీలక పాత్ర పోషించారు. రాష్ట్రంలోని80లక్షల మంది ప్రైవేట్ ఉద్యోగుల పక్షాన పోరాడుతున్న తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంక్షేమ సంఘానికి భారతీయ జనతా పార్టీ తరపున ఒక స్థానాన్ని కల్పించాలని కోరడం జరిగింది.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)
కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకుని యాదవ సంఘం నిర్వహిస్తున్న ర్యాలీకి దేవరకొండ మాజీ ఎంఎల్ఎ నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో గురువారం నాడు శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని పాతూరు ఆంజనేయస్వామి దేవాలయం నుంచి జాతీయ రహదారుల వెంట చౌరస్తా వరకు కృష్ణాష్టమి ర్యాలీ ఉత్సాహంగా నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకొండ మాజీ ఎంఎల్ఎ నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్ముని నుంచి మనం నేర్చుకోవాల్సి చాలా ఉందని, స్వయంగా కృష్ణుడు బోధించిన భగవద్గీత ఎన్నో జీవిత సత్యాలను, మనిషి పుట్టుక నుంచి కడవరకు అద్భుత ఆచరణ నియమాలను నేర్పి మహత్తర మార్పును తీసుకువస్తుందని, మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందంటూ, కనుల పండుగగా ర్యాలీని చేపట్టిన యాదవ సంఘ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఎ సిరాజ్ ఖాన్, నీలా లక్ష్మయ్య, నాయిని తిరుమల్‌రెడ్డి, మైలా బుచ్చిరెడ్డి, బూడిద వెంకటయ్య, బూడిద మల్లేష్, ముడిగ శేఖర్, పొగాకు మల్లి ఖార్జున్, బోడ అశోక్, బోడ యాదగిరి, బోడ కుమార్, బోడ శ్రీను, బోడ కృష్ణ, వరికుప్పల శ్రీనివాస్, శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.




**నల్లగొండ వార్త**



# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

కట్టంగూర్,సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)



శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నారాయణస్వామి దేవస్థానం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించి ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు యాదవులు,యువత ఉత్సాహంగా పాల్గొని ఉట్లు కొట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ పూజారి రామదుగు శ్రీనివాస్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు కోమటి భాస్కర్, మీలా వేణు, ఒరుగంటి రమేష్, రెడ్డిపల్లి సైదులు, ముక్కాముల శేఖర్‌యాదవ్, సుంకరబోయిన గంగాధర్, సుంకరబోయిన శ్రీను, ముక్కాముల శ్రీను, ముక్కాముల యాదయ్య, గట్టిగొర్ల సత్తయ్య, గట్టిగొర్ల గంగరాజు పాల్గొన్నారు.

# పనులను నాణ్యతతో చేపట్టాలి : జడ్పీటిసి బలరామ్


కట్టంగూర్,సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)



గ్రామాల్లో చేపట్టే పనులను నాణ్యతతో చేపట్టాలని జడ్పీటిసి తరాల బలరామ్ సూచించారు. గురువారం ఆయన మండలంలోని ముత్యాలమ్మ గూడెంలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో మండలంలో పెద్దఎత్తున నిధులను సేకరించి పనులను చేపట్టడం జరుగుతుందని, మండల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.

# రైతులకు రుణమాఫీ పత్రాలను అందజేసిన పిఎసిఎస్ చైర్మన్ అవుల వెంకన్న యాదవ్

గుర్రంపోడ్, సెప్టెంబర్ 7, (ప్రభాతవార్త):



నల్లగొండ జిల్లా గుర్రంపోడ్ మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ సందర్భంగా రైతులకు రుణమాఫీ పత్రాలను పిఎసిఎస్ చైర్మన్ అవులవెంకన్న యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వ్యవసాయానికి 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా ఇచ్చి, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసి ధాన్యానికి మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో సీఈఓ మేనేజర్, సూపర్వైజర్, పిఎసిఎస్ సిబ్బంది, డైరక్టర్లు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించండి

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)

ప్రజలకు భారంగా మారిన కేంద్ర ప్రభుత్వం పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఉరుమడ్ల గ్రామంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన తెలిపి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గురువారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత ం అధికారం లోకి వచ్చిన తొమ్మిదేళ్ల పాలనలో ధరలు విపరీతంగా పెంచిందన్నారు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలపై పన్ను భారాన్ని మోపడానికి పోటీపడుతున్న ప్రభుత్వాలకు రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన



గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పామనుగుల్ల అచ్చాలు, సీపీఎం మండల నాయకులు ఐతరాజు నరసింహ, గ్రామశాఖ కార్యదర్శి బెలిజ మల్లయ్య, నాయకులు రూపని రాములు, కురుపాటి లింగయ్య, వావిళ్ల మహేష్, జనపాల నర్సమ్మ, మర్రి సులోచన, వస్కుల మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

చిట్యాల, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)



చిట్యాల మున్సిపాలిటీలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయం, కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. యాదవ యువకులు ఉట్లు కొటేట కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉట్టి కొట నటువంటి సాదం కృష్ణతేజను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పాటి మాధవరెడ్డి, గుండెబోయిన సైదులు, జడల చిన్న మల్లయ్యయాదవ్, నారబోయిన శ్రీనివాస్, జగిని భిక్షంరెడ్డి, పోషబోయిన నర్సింహ, గుండెబోయిన శ్రీనివాస్, రెమిడాల లింగస్వామి, మెండే సైదులు, షీలా సత్యనారాయణ, జిట్టా చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మనీషా మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి,సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)



ఆకతాయిల వేధింపులు తాళలేక తీవ్ర మనస్థాపానికి గురై ఇటీవలి గడ్డి మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన అమ్మనబోలు గ్రామానికి చెందిన మనీషా మృతి పట్ల గ్రామ ప్రజలు సంతాపం ప్రకటించారు. గ్రామంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కొవ్వొత్తులతో తమ సంతాపాన్ని తెలిపారు. విద్యార్థినులను వేధింపులకు గురి చేసిన వారిపై నిర్భయ కేసు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించి మనీషా ఆత్మకు శాంతి చేకూరేలా చూడాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ

నార్కట్‌పల్లి,సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 13వ విడత సామాజిక తనిఖీ, ప్రజా వేదిక కార్యక్రమాన్ని గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేయగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయి అధికారులు ,ప్రజలు సమన్వయంతో పథకాల అమలులో పాల్గొని అభివృద్ధి చెందాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, అసిస్టెంట్ పిడి శైలజ, జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాల్, ఉపేందర్ రెడ్డి, ఎంపిడిఓ యాదగిరి, ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, చింత దేవకమ్మ, సర్పంచ్‌లు సతీష్, శేఖర్ రెడ్డి తదితర వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు , సంబంధిత అధికారులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎంపిపి

నార్కట్‌పల్లి,సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)

మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన బెల్లి చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందగా మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ఆయన మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.నివాళులు అర్పించిన వారిలో స్థానిక నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

నకిరేకల్, సెప్టెంబర్ 07 (ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీని బూత్ లెవల్ నుండి బలోపేతం చేయాలని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు శ్రీనివాస్ అన్నారు. నకిరేకల్‌లో డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం 18మంది ధరఖాస్తు చేసుకున్నారంటే కాంగ్రెస్ బలంగా ఉన్నదని, కాంగ్రెస్ పార్టీ అడ్డా నకిరేకల్ అన్నారు. 18 మందికి సమర్ధ నాయకత్వ లక్షణాలు ఉన్నాయని వీరిలో పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చిన మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. టికెట్ కావాలని స్వార్థంతో కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరాల్సిన అవసరం పార్టీకి లేదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ద్వైద రవీందర్, కేతేపల్లి మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, నకిరేకల్ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం, మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, చెరుకు సుధాకర్, నలగాటి ప్రసన్నరాజ్, బోళ్ల వెంకట్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య తదితరులు ఉన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం మహాలక్ష్మి అంశ

చింతలపాలెం, సెప్టెంబర్ 07 (ప్రభాతవార్త :



బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం మహాలక్ష్మి అంశ అని హుజుర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని తమ్మావరంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ వేడుకలలో గురువారం ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బొడ్రాయి పండుగ నిదర్శనం అన్నారు. బొడ్రాయి గ్రామ దేవతలకు ప్రతినిధి అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఆచారాలకు అనుగుణంగా దైవ చింతనను కలిగి ఉండా లన్నారు. బొడ్రాయి మహోత్సవం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్తమద్ది వెంకట్‌రెడ్డి, జెడ్పిటిసి చంద్రకళ, వైస్ ఎంపిపి శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ రంగాచారి, సర్పంచ్ గడ్డం అరుణ, ఎంపిటిసి సైదిరెడ్డి తదితరులు ఉన్నారు.

## తోటి మిత్రునికి ఆర్థిక సహాయం

చిట్యాల, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)



గతంలో తమతో పాటు కాలేజ్ చదువుకున్న కర్రె లింగస్వామి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని మిత్రులు రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, ఎండి సయ్యద్, కోనేటి కృష్ణ, నిమ్మనగోటి శివశంకర్, శంకర్, కొంగర రంజిత్ ఉన్నారు.

## విప్లవ యోధుడు రావి నారాయణరెడ్డి

చౌటుప్పల్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)

తెలంగాణ సాయుధ పోరాటంలో, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రావి నారాయణరెడ్డి పాత్ర దేశ చరిత్ర ఉన్నంత కాలం మర్చిపోలేనిదని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి అన్నారు. రావి నారాయణరెడ్డి 33వ వర్ధంతి వేడుకలను గురువారం చౌటుప్పల్‌లోని పార్టీ కార్యాయలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన చిత్ర పటానికి పూలమలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా చేసిన ఉద్యమాలను ఈ సందర్భంగా ప్రస్తుతించారు. ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పిల్లి శంకర్, కొండూరు వెంకటేశం, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్ యాదవ్, రొండి నర్సింహ, బోయ మంకులు, దాసరి అంజయ్య తదితరులున్నారు.



# మరమరాల తయారీకి పెట్టింది పేరు కట్టంగూర్



- 80ఏండ్ల కిందట వెలసిన పరిశ్రమ..
- ఎంతోమంది కుటుంబాలకు ఉపాధి...
- కుటీర పరిశ్రమగా ఏర్పాటు...
- ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు...
- దేవాలయాలు, జాతర్ల వద్ద విక్రయాలు

**కట్టంగూర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త** : నాటి జాతీయ రహదారి 9 నేటి 65నెంబర్ జాతీయ రహదారిపై ఉన్న నల్లగొండ జిల్లాలోని కట్టంగూర్ మండల కేంద్ర మురవరాలు (బొంగులు) పరిశ్రమల కేంద్రంగా విలసిల్లుతోంది. దాదాపు 80 ఏళ్ల కిందటే ఇక్కడ ఈ పరిశ్రమలను ఏర్పాటే చేశారు. మొదటగా పద్మశాలి కుటుంబానికి చెందిన నల్లా వెంకట్రాములు కట్టంగూర్‌లో దేశీయ విధానంలో పరిశ్రమను ఏర్పాటు చేశాడు. అనంతరం స్థానికులు తమ ఇండ్లల్లోనే 50 చిన్నపాటి కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి బొంగులు తయారు చేయడం ప్రారంభించారు.





అనంతరం నూతనంగా వచ్చిన టెక్నలాజీ విధానం రావడంతో రోస్టర్ (యంత్రాలు) పద్దతిలో దాదాపు 35పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని మరమరాలు తయారు చేయడం మొదలుపెట్టారు. గత 80 ఏళ్లుగా అనేక మంది ఈ పరిశ్రమను ప్రధాన వృత్తిగా ఎంచుకొని జీవిస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో మరమరాలు తయారు చేస్తున్నప్పటికి నాణ్యత, రుచి, శుచిలో కట్టంగూర్ మరమరాలను అమితంగా ఇష్టపడుతారు. అందుకే కట్టంగూర్‌లో తయారయిన మరమరాలు ప్రసిద్ధిగాంచాయి. నోట్లో వేసుకోగానే కరిగిపోయే మరమరాలు (బొంగులు) తయారు చేయాలంటే ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయి. మరమరాల తయారీ విధానం...దేశీయ విధానం ప్రకారం వడ్లను పెద్ద గూనల్లో ఏడు గంటలపాటు నాన పెడతారు. ఆతర్వాత నాన పెట్టిన వడ్లను తీసి బట్టిల్లో వేడి చేస్తారు. మిషన్లో వేసి చెక్కు బియ్యంగా మారుస్తారు. చెక్కు బియ్యాన్ని పాత పద్ధతిలో ఎండలో రెండు గంటల పాటు ఆరబెడతారు. దుబ్బ మట్టితో తయారు చేసిన బట్టి కింద భాగంలో మంట పెట్టి పెంకను వేడి చేస్తారు. ఉప్పు నీరు కలిపిన ఆరకిలో చెక్కు బియ్యాని ప్రతిసారి వేడి చేసిన పెంకులో వేసి కర్రతో ఉప్పు నీరు కలిపిన ఆరకిలో చెక్కు బియ్యాని ప్రతిసారి వేడి చేసిన పెంకులో వేసి కర్రతో కలపడంతో మరమరాలుగా మారుతాయి.

### నేటి ఆధునిక పద్దతి రోస్టర్ (యంత్రాల)తో బొంగుల తయారు విధానం...

టెక్నాలజీ మారి నూతన పద్ధతులు రావడంతో మరమరాలు (బొంగుల)ను తయారు చేస్తున్నారు. రోస్టర్ విధానంతో బొంగులను సులభంగా తయారు చేయవచ్చు. ఇది పూర్తిగా విద్యుత్, కార్మికులతో ఆధారపడి పని చేస్తుంది. రోస్టర్ల విధానం నాలుగు విద్యుత్ మోటర్ల సహాయంతో పని చేస్తుంది. దొడ్డు రకం (1010,64) వడ్లను 180 డిగ్రీల టెంపరేచర్ ఉన్న వేడి నీళ్లలో 10గంటలు నాన పెడతారు. వేడి నీళ్ల తీసిన రెండు గంటల తరువాత మళ్లీ 180 డిగ్రీల టెంపరేచర్ ఉన్న వేడిలో వడ్లనువేయిస్తారు. వేయించిన వడ్లను కూలింగ్లో ఉంచి మిషన్లో వేసి చెక్కు బియ్యంగా మారుస్తారు. చెక్కు బియ్యాన్ని వేడి యంత్రంలో ఆరబెడుతారు) 220 డిగ్రీల టెంపరేషర్ ఉన్న వేడి యంత్రంలో ఆరబెట్టిన బియ్యంను పోసి ఉప్పునీటిని కలుపడంతో రోస్టర్లోకి వెళ్లి బొంగులు తయారై బయటికి వస్తాయి.

### వివిధ రాష్ట్రాలకు రాష్ట్రాలకు ఎగుమతులు... దేవాలయాలు, జాతర్ల వద్ద విక్రయాలు...

కట్టంగూర్లో తయారు చేసిన మరమరాలు, మురమరాలు, బొంగులు వారానికి ఒక రోజు సుమారు 50లోడ్లను డీసీఎం, ఇతర వాహనాల్లోమన రాష్ట్రంలో కాకుండా కర్ణాటక, ముంబాయి, చెన్నై తదితర ప్రాంతాలకు ఎగుమతులు చేస్తారు. వ్యాపారులు మరమరాలను కొనుగోలు చేసి పుణ్యక్షేత్రాలైన యాదగిరిగుట్ట, అన్నవరం, శైలం, భద్రాచలం, వేములవాడ తదితర దేవాలయాలతోపాటు సమ్మక్కసారక్క, పెద్దగట్టు లింగమంతులు, చెరువుగట్టు జాతరలో విక్రహిస్తారు. చిరు వ్యాపారులు కూడా మరమరాలను తీసుకెళ్లి పట్టణాలు, గ్రామాల్లో అమ్ముకొని ఉపాధి పొందుతున్నారు.

### ప్రత్యేక్షంగా, పరోక్షంగా 500 మందికి ఉపాధి...

కట్టంగూర్లో బొంగుల పరిశ్రమ ద్వారా కట్టంగూర్ మండలంలోని పలు గ్రామాలతో పాటు ఇరత మండలాలకు చెందిన సుమారు 500 మంది వరకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రతి రోజు ఈ పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతున్నారు. కూలీలతో పాటు వాహనదారులు, హమాలీలు ఈ పరిశ్రమ వల్ల ఉపాధి పొందుతూ సొంతంగా తయారీ పరిశ్రలు ఏర్పాటు చేసి పరువురికి ఉపాధి కల్పిస్తున్నారు.

### 25 సంవత్సరాలుగా ఉపాధి పొందుతున్నాం

### దోరెపల్లి ఏడుకొండలుగౌడ్, కార్మికుడు :



ప్రతి రోజు ఏడు నుండి ఎనిమిది గంటలు పని చేస్తే కూలీ గిట్టు బాటువుతోంది. రోజు తెల్లవారు జామున పరిశ్రమలోకి వచ్చి నాన పెట్టిన వడ్లను వేడి చేయడం నుండి మరమరాల తయారయ్యే వరకు ఉదయం 11గంటలు అవుతుంది. భార్యభర్తలిద్దరం ప్రతి రోజు ఆరు బస్తాల చెక్కు బియ్యాన్ని మురమురాలుగా తయారు చేస్తాం. పరిశ్రమలో గత 25 సంవత్సరాలుగా పని చేస్తున్నాం. రోజుకు ఇద్దరికి రూ.1500 వరకు సంపాదిస్తూ ఉపాధి పొందుతున్నాం.

### ప్రతి రోజు కూలీ గిట్టుబాటవుతోంది : పొడిచేటి సైదమ్మ....



బొంగుల తయారీ పరిశ్రమ వల్ల ప్రతి పరిశ్రమలో రోజు 10 మందికి ఉపాధి దొరుకుతుంది. వ్యవసాయం లేకపోవడంతో బొంగుల తయారీ మీదనే ఆధారపడి బతుకుతున్నాం. ఉదయం తయారైన బొంగులను బస్తాలు, ప్యాకెట్లలో నింపుతూ ఉపాధి పొందుతున్నాం. గత 15 సంవత్సరాలుగా రోజు ఏడు నుంచి ఎనిమిది గంటలు పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ పిల్లలను చదివిస్తున్నాం.

### తాతల కాలం నుండి ఇదే వ్యాపారం రాపోలు వెంకటేశ్వర్లు, బొంగుల పరిశ్రమ యజమాని ..



మా తాతల కాలం నుండి బొంగులు తయారు చేస్తున్నాం. మొదట దేశీయ విధానం ద్వారా ఇండ్లల్లోనే తయారు చేసేవాళ్లం. రోస్టర్లతో తయారు చేయడం ఖర్చుతో కూడుకున్న పని అయినా వ్యాపార మక్కువతో రోస్టర్లు ఏర్పాటు చేసి మరమరాలు తయారు చేస్తున్నాం. పలు దేవాలయాల వద్ద కట్టంగూర్లో తయారైన మరమరాలనే భక్తులకు విక్రయిస్తున్నాము. ఉత్సవాలు, జాతర్ల సమయంలో మరమరాలకు మంచి గిరాకి ఉంటుంది. భారీ ఖర్చుతో కూడుకున్న వ్యాపారం కావడంతో కొంత మంది వ్యాపారులు పరిశ్రమలకు మూసి వేయడంతో వ్యాపారం కొద్ది కాలంగా క్షీణించింది.



## హామీల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం : మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి



**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 7** : హామీలను అమలుపరచడంలో కేసీఅర్ బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి విమర్శించారు. గురువారం హాలియాలో భారత్ జోడో యాత్ర ప్రారంభించి సంవత్సరం పూర్తైన సందర్భంగా ర్యాలీని ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం నియంతపాలన కొనసాగిస్తూ ప్రజలను కొనుగోలు చేస్తూ బిచ్చగాళ్లుగా తయారుచేసిందన్నారు. ఇళ్ల నిర్మాణం కోసం 5 లక్షల అని చెప్పి మరలా దానిని 3 లక్షలకు చేసి అది కూడా కాగితాలకే పరిమితమైందన్నారు. 9 సంవత్సరాలుగా ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా దాటవేస్తుందని, ఇళ్ల నిర్మాణం, రుణమాఫీ కాంగ్రెస్ ప్రకటించనున్న 4వేల ఫించన్, రైతులకు గిట్టుబాటు ధర కోసం కాంగ్రెస్‌ను నిలబెడితే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. 16, 17 తేదీలలో సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహిస్తున్నారని 29 రాష్ట్రాల ప్రతినిధులు హాజరవుతారని ఇది తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి శుభసూచికమన్నారు. అదే విధంగా 17 సాయంత్రం లక్షలాది మందితో బారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ సభలో సోనియా, రాహుల్, ప్రియాక, మల్లీఖార్జున్‌ఖార్గె హాజరవుతారని, ఈ సభలో తీర్మాణాలను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఇదే తీర్మాణాలను నియోజకవర్గానికి ఒక ముఖ్య అతిధిని నియమించి అన్ని నియోజకవర్గాల్లో 18వ తేదీన నియోజకవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యపరచనున్నట్లు తెలిపారు. అంతకు ముందు యువ నాయకుడు, జానా తనయుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి అధ్వర్యంలో ఐటీఐ నుంచి నుంచి ప్రధాన కూడాలి వరకు కదిలివచ్చిన కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ర్యాలీలలో నియోజకవర్గంలోని అన్ని మండలాలల నుంచి కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, అంకతి సత్యం, పబ్బా యాదగిరి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, బుచ్చిరెడ్డి, పాంపాటి శ్రీనివాస్, అంజనేయులు, జూపల్లి శ్రీనివాస్, పగడాల నాగరాజు, సాజిద్, సైదులు, రావుల శ్రీనివాస్, నెర్మటి వెంకట్‌రెడ్డి, కుందూరు రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వట్టిమర్తి వద్ద జాతీయ రహదారిపై వెలిగిన విద్యుద్దీపాలు




### ప్రభాతవార్త కథనానికి స్పందించిన రహదారి గుత్తేదారు సంస్థ మేనేజర్

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త** : చిట్యాల మండలం వట్టిమర్తి స్టేజి వద్ద జాతీయ రహదారిపై జంక్షన్‌లోని డివైవర్ మధ్యలో రహదారి గుత్తేదారు సంస్థ ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలు గత కొన్ని రోజులుగా వెలగక నిశీధిమయంగా మారింది. దీంతో రాత్రి సమయంలో ద్విచక్రవాహనదారులు, పాదచారులు రోడ్డు దాటే సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో వార్త దినపత్రికలో గురువారం వట్టిమర్తి వద్ద జాతీయ రహదారిపై వెలగని విద్యుద్దీపాలు అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి రహదారి గుత్తేదారు సంస్థ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి వెంటనే స్పందించి విద్యుద్దీపాలకు మరమ్మత్తులు చేయించి వెలిగేలా చర్యలు చేపట్టారు.

# బిసిల సింహగర్జన విజయవంతం చేయాలి

**.... వీరమల్ల కార్తీక్‌గౌడ్**

*చండూరు/గట్టుప్పల్,7సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



ఈ నెల 10న హైద్రాబాద్‌లో జరిగే బిసిల సింహగర్జన గోడపత్రికలను గురువారం మునుగోడు నియోజకవర్గంలోని గట్టుప్పల్ మండల కేంద్రంలో బిసి సంక్షేమ సంఘంఆధ్వర్యంలోఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిసి సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమల్ల కార్తీక్‌గౌడ్ మాట్లాడుతూ సబండవర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యంగా ఈ నెల 10వ తేదీన హైద్రాబాద్‌లో బిసిల సింహగర్జన సభ నిర్వహిస్తున్నా మన్నారు. ఆరుశాతం లేని కులాలకు అధిక టికెట్లు కేటాయిస్తూ,సామాజిక న్యాయాన్ని అణగదొక్కుతున్న రాజకీయపార్టీల భరతంపట్టాలని అన్నారు. ఓట్లు బిసిలవి, పదవులు అగ్రకులాలకు కేటాయిస్తూ రాజకీయపార్టీలు బిసిలను మోసం చేస్తున్నాయన్నారు. బిఆర్‌ఎస్‌పార్టీ బిసి వ్యతిరేక పార్టీగా నిలిచిందన్నారు. జనాభాదామాషా ప్రకారం సీట్లు కేటాయించేలా అన్ని రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకురావడానికి బిసిల ఎజెండాగా2023 ఎన్నికలు నిర్వహించేలా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దగోని నరేందర్‌గౌడ్, మామిడాల మోజేష్, బిసి యువజన సంఘం చండూరు మండలాధ్యక్షుడు మామిడి రాజు, చండూరు టౌన్ అధ్యక్షుడు మధు, చిలివేరు వేణు, పెద్దగోని రాఘవేంద్ర, నారాయణపూర్ మండల అధ్యక్షులు కొప్పు రామకృష్ణ, బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బొల్లపల్లి లక్ష్మణ్, విల్ల ఉపేందర్, గుర్రం ప్రదీప్‌కుమార్, భీమగాని సాయి, పెద్దగోని శేఖర్, మామిడి శ్రీను, పెద్దగోని అనిల్, ప్రశాంత్, దుబ్బాక నవీన్, తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

*మర్రిగూడ, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త*



మండల కేంద్రమైన మర్రిగూడ, చుట్టుపక్కల గ్రామాల్లో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉట్లు కొట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. కృష్ణాష్టమి వేడుకల ప్రాధాన్యతను తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. చిన్నారులు వేసిన కృష్ణుడు, గోపికల వేషధారణ ఆకట్టుకుంది. ఉట్లు కొట్టి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ ఎంఎల్‌ఏ టికెట్ సాంబమూర్తి యాదవ్ దరఖాస్తు

*వేములపల్లి, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త*



త్వరలో జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గ ఎంఎల్ఏగా పోటీచేసే అవకాశం కల్పించాలని వేములపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు చిర్ర సాంబమూర్తి యాదవ్ దరఖాస్తు చేసుకున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షుల సంపూర్ణ సహకారంతో బలహీన వర్గానికి చెందిన చిర్ర సాంబమూర్తి యాదవ్ గురువారం హైదరాబాద్ నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మిర్యాలగూడ అసెంబ్లీ స్థానానికి ఎంఎల్ఏ అభ్యర్థిగా పోటీచేసే అవకాశం కల్పించాలని దరఖాస్తు చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ అసెంబ్లీకి భారతీయ జనతాపార్టీ అభ్యర్థిగా పోటీచేసే అవకాశం కల్పించాలని దరఖాస్తు చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ అసెంబ్లీకి భారతీయ జనతాపార్టీ అభ్యర్థిగా పోటీచేసేందుకు దరఖాస్తు చేసుకున్న సందర్భంగా ప్రతి పాదించిన, బలపరిచిన బిజెపి మిర్యాలగూడ పట్టణ, మిర్యాలగూడ, దామర చర్ల, అడవి దేవులపల్లి, మాడ్గులపల్లి, మండల అధ్యక్షులకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బొమ్మకంటి నర్సింహగౌడ్, కర్ర దామోదర్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో పారిశుద్ధ్య పనులు పూర్తి చేయిస్తా

*మునుగోడు, సెప్టెంబర్ 07 (ప్రభాతవార్త :*



త్వరలో పారిశుద్ధ్య పనులు పూర్తిచేయిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో గ్రామ పంచాయతీలు పర్యటించి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్, ఉప సర్పంచ్ పందుల పవిత్రశ్రీను, ఎంపిటిసి ఈద నిర్మల శరత్‌బాబు, వార్డు సభ్యులు యడవల్ల సురేష్, ఎర్రబెల్లి శంకర్‌రెడ్డి, పాలకురి అశోక్, నరేష్, పందుల నర్సింహ్మ, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి, నాయకులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, ఎరుకొండ శ్రీనివాస్, రావిరాల కుమారస్వామి, పందుల పాపయ్య, మేకల కృష్ణయ్య, కిరణ్, రాజశేఖర్, రవి, లింగస్వామి, గాలిబాబు, విజయ్, ప్రణయ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు వాలీబాల్ కిట్లు పంపిణి

**.... లయన్స్‌క్లబ్**

*చండూరు,7సెప్టెంబర్,(ప్రభాతవార్త):*




చండూరు మున్సిపాలిటి పరిధిలోని అంగడిపేట విద్యార్థులకు వాలీబాల్ కిట్లను గురువారం లయన్స్‌క్లబ్ చండూరు అధ్యక్షులు కొత్తపాటి రవి అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కొత్తపాటి సతీష్, నెల్లూరు శ్రీనివాస్, సంగు జానయ్య, సభ్యులు మందడి శంకర్‌రెడ్డి, ఏనుగు వెంకట్‌రెడ్డి, కొత్త అంజిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయి దివ్యాంగుల హక్కుల జాతీయ సదస్సును జయప్రదం చేయండి

**-ఎన్‌పీఆర్‌డీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్**



**భూధాన్‌పోచంపల్లి, (ప్రభాతవార్త :** పోచంపల్లి మండల టౌన్‌తో పాటు జిబ్లక్ పెల్లి భీవన పెల్లి గ్రామాలలో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్‌పీఆర్‌డీ చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ స్థాయి సదస్సును జయప్రదం చేయాలి బుధవారం పోచంపల్లి టౌన్ జిబ్లకపెల్లి భీమనపల్లి గ్రామాల దగ్గర కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ .. దివ్యాంగుల సమస్యలపై నిరంతరం పనిచేస్తూ ఆత్మగౌరవ హక్కుల సాధనకై లక్ష్యంగా జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులను చైతన్యం చేస్తూ అనేక కార్యక్రమాలను రూపకల్పన చేస్తూ ఆర్పీడీ చట్టం సాధన కోసం ఉద్యమించి రైల్వేలలో కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ విద్య ఉద్యోగం రిజర్వేషన్ అమలు వంటి నిరంతరం పోరాడుతున్నామని, దివ్యాంగుల పెన్షన్ పెంపు కోసం అంత్యోదయ రేషన్‌కార్డులు సబ్సిడీ రుణాలు పెంపు కోసం వివాహ ప్రోత్సాహం 1.25లక్షల పెంపు, డబుల్‌బెడ్‌రూం ఇండ్ల ఐదు శాతం వాటా 21 రకాల వైకల్యం ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని దివ్యాంగులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి సంస్కృత ఉత్సవాలు నిర్వహిస్తూ జిల్లాలో దివ్యాంగులను చైతన్యం చేస్తూ ముందుకు సాగుతున్న సంఘం ఏదంటే మన ఎన్‌పీఆర్‌డీ అని అన్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఆర్డీవో డివిజన్ స్థాయి సదస్సును ఉన్న దివ్యాంగుల చైతన్య పరచడం కోసం దివ్యాంగుల హక్కుల అవగాహన కల్పించడం కోసం ఈ నెల 12వ తేదీన చౌటుప్పల్ పట్టణ కేంద్రాల్లో సదస్సు నిర్వహించడం జరుగుతుందని కావున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏర్పుల శివయ్య, మండల కార్యదర్శి చుక్క నరేష్, టౌన్ అధ్యక్షులు భిక్షపతి, కార్యదర్శి అందె శేఖర్, మండల నాయకులు మేకల రామకృష్ణారెడ్డి, పోచంపల్లి టౌన్ కోశాధికారి ఆడెపు సైదులు, మండల నాయకులు దోతి శ్రీశైలం, బాలాచారి, చొప్పరి రాజు, ఆదిమూలం శ్రీనివాస్, వడ్డబోయిన ఐలమ్మ, కప్పల సత్యనారాయణ, మహేష్, గోని మహేష్, మైల పరమేష్, పెదరాలపెల్లి అధ్యక్షులు గుండె శ్రీను, దోర్నాల పారిజాత తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త*



గురువారం బిజెపి దేవరకొండ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం స్థానిక ముదిగొండ రోడ్డులోగల సాయి రమ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పేర్ల జితేందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజూరాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ విచ్చేయుచున్నారు. కావున ,కొండమల్లేపల్లి గ్రామం ప్రతి బూత్ నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలివెల్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారతీయ జనతాపార్టీ కొండమల్లేపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో కోరారు.

# జోడో యాత్ర ర్యాలీకి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

తిపురారం,7సెప్టెంబర్,(ప్రభాతవార్త):
రాష్ట్ర కాంగ్రెస్ కమిటి ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ర్యాలీకి మండలం నుండి కాంగ్రెస్‌శ్రేణులు గురువారం భారీగా తరలి వెళ్లాయి.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, ఎంపిపి అనుముల పాండమ్మ శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు ,నాయకులు మండల కేంద్రంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలి నిర్వహించి హాలియాకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# గంగదేవమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ



తిపురారం,7సెప్టెంబర్,(ప్రభాతవార్త):
మండలంలోని అల్వాల్‌పాడు గ్రామంలో నిర్మిస్తున్న గంగ దేవమ్మ దేవాలయ నిర్మాణ భూమిపూజ కార్యక్రమం గురువారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో యాదవుల ఆరాధ్యదైవమైన గంగదేవమ్మ ఆలయం నిర్మించాలని గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయం అన్నారు.ఇందుకు తనవంతు సహకారం ఉంటుందని తెలిపారు. అంతకుముందు ఆయనకు గ్రామస్తులు సర్పంచ్ చెవుల రామయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి,డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాంనాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు బి.నరేందర్,పామోజు వెంకటాచారి, సర్పంచులు సుశీల్‌నాయక్, గుండ్లపల్లి సునీత వెంకట్‌రెడ్డి,నాయకులు రాంచంద్రయ్య, మడుపు వెంకటేశ్వర్లు,చిన్న మట్టయ్య, వెంకన్న యాదవ్,మాజి ఎంపిటిసి నూనె చెన్నాలు,సిద్ధాంతి కృష్ణ,ఉప సర్పంచ్ సేవానాయక్, చంద్రమోహన్,తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ దేవాలయ భూమి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# మిర్యాలగూడలో బిఎల్ఆర్ అధ్వర్యంలో కాంగ్రెస్ భారీ ర్యాలీ

మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త)
కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్‌గాంధీ జూడోయాత్ర చేసి ఏడాదికాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎఐసిసి పిలుపు మేరకు గురువారం పట్టణంలో మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అధ్వర్యంలో స్థానిక హనుమాన్‌పేట ఫ్లైవర్ బ్రిడ్జి నుండి ఈదులగూడెం చౌరస్తా వరకు వేలాదిగా తరలివచ్చిన కాగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిమానులతో భారీ ర్యాలీ, పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ జూడోయాత్ర సెప్టెంబర్ 7న మొదలై కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 146 రోజుల 5వేల కిలోమీటర్లు నడిచి ప్రజల కష్టాలు బాధలు తెలుసుకొని ప్రపంచ చరిత్రలోనే ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించిన అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ అన్నారు. బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కొరకు అహర్నిశలు ఆలోచించే అభ్యున్నతవాది రాహుల్‌గాంధీ అని ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేయాలన్నారు. అదే స్ఫూర్తితో హనుమాన్‌పేట ఫ్లైవర్ బ్రిడ్జి నుండి చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించినట్లు తెలిపారు. రాహుల్‌గాంధీ జూడోయాత్రతోనే కేంద్రంలో భారతీయ జనతా పార్టీ, తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ పతనంలో ఖరారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూనీతకృపయ్య, పగిడి రామలింగయ్యయాదవ్, డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, క్రికెటర్ జానీ, ఎంపిటిసిలు బెజ్జం సాయి, ఇజ్రాయిల్, సర్పంచులు బంటు కిరణ్, అంజిరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు అజారుద్దీన్, సిద్దునాయక్, అలీ తదితరులు పాల్గొన్నారు.



# జమియత్ ఉలేమా బహిరంగ సభను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ (ప్రభాతవార్త)
ముస్లీం మైనార్టీల సమస్యల పరిష్కారానికి, డిమాండ్ల సాధనకు జమియత్ ఉలేమా అధ్వర్యంలో ఈనెల 10న నల్లగొండ క్లాక్‌టవర్ వద్ద బహిరంగసభ నిర్వహించనున్నట్లు ఉలేమా తెలంగాణ ఆంధ్ర రాష్ట్ర ప్రధానకార్యదర్శి మౌలానా ఖలీల్‌అహ్మద్ సాబిర్ తెలిపారు.విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాసనసభ రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలకు తమ డిమాండ్లను ముందు ఉంచేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా పాత జిల్లా కేంద్రాల్లో బహిరంగ సభలు నిర్వహించనున్నామని, అందులో భాగంగా నల్లగొండలో బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 16శాతం జనాభా ఉన్న ముస్లీంలకు గుర్తింపు లేదని, ముస్లీంలకు రాజకీయ, ఉద్యోగ, ఉపాధి సంక్షేమ పథకాల్లో ఎలాంటి ప్రాతినిత్యం,రిజర్వేషన్ లేకపోవడం బాధకరమన్నారు. బహిరంగ సభకు వేలాది సంఖ్యలో ముస్లీంలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఉలేమా డివిజన్ అధ్యక్షుడు మౌలానా మొహమ్మద్‌వలీఉల్లా, మౌలానా మొహమ్మద్ మగ్దూం, మెయినుద్దీన్, రియాజ్, మహమ్మద్ ఇమ్రాన్, నియోజకవర్గ అధ్యక్షుడు మొహమ్మద్ ఉమర్‌అఖిల్, హాఫీజ్, మొహమ్మద్ రఫీ, హాఫీజ్, మొహమ్మద్ రఫీఖాన్‌లున్నారు.




## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

వలిగొండ, (ప్రభాతవార్త) :
భగవాన్ శ్రీకృష్ణుని జన్మదినం క్రిష్ణాష్టమిని పురస్కరించుకుని గురువారం భక్తిశ్రద్ధలతో దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లిదండ్రులు తమ చిన్న పిల్లలను శ్రీకృష్ణుని వేషధారణ చేసి ఆనందాలతో వేడుకలను నిర్వహించారు. సాయంత్రం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఉట్ల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్లు కొట్టే యువతీ యువకులపై రంగు రంగుల నీళ్ళు చల్లి ఉత్సవాలన ఉల్లాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, గొళ్ళ కురుమలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




## యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి సేవలో గజ్జెల నగేష్

యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై గల శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని గురువారం తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకస్వాములు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాద వితరణ గావించారు.

## పాలడుగు గ్రామంలో విస్తృతంగా మేరీ మాటి, మేర్ దేశ్

మోత్కూరు (ప్రభాతవార్త):



భారత ప్రధాని ఆదేశానుసారం గురువారం పాలడుగు గ్రామంలో మేరీ మాటి, మేర్ దేశ్ కార్యక్రమంలో భాగంగా స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఢిల్లీలో స్వతంత్ర ఆర్మీ జవాన్లకు అమరవీరుల స్మృతివనం అమృత వాటిక నిర్మాణం కోసం మట్టి సేకరణ కార్యక్రమంలో బీజేపీ మోత్కూరు రూరల్ ఉపాధ్యక్షులు గుడే మధుసూధన్, జనసేన అధ్యక్షులు బొడేగే కంట్లం, ముకముల నర్సింహ, పబ్బు మహేష్ గౌడ్, ముకాముల రవి, పబ్బు మహేష్, నరేష్, వెండి రజనీకాంత్ పాల్గొన్నారు.

## అవార్డులు బాధ్యతను పెంచుతాయి

మోత్కూరు (ప్రభాతవార్త):



అవార్డులు బాధ్యతలను పెంచుతాయని అవార్డు గ్రహీతలు ముందుకంటే ఎక్కువ అంకితభావంతో పనిచేయాల్సి ఉంటుందని ప్రజా భారతి అధ్యక్షులు దేవినేని అరవిందరాయుడు అన్నారు. ప్రజా భారతి పూర్వ ప్రధాన కార్యదర్శి ఉపాధ్యాయురాలు మరి జయశ్రీ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన సందర్భంగా గురువారం స్థానిక గ్రంధాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జయశ్రీ విద్యా బోధనలో అంకితభావం కలిగిన ఉపాధ్యాయురాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రజాభారతి సంస్థ సభ్యులు జయశ్రీకి శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాభారతి ప్రధాన కార్యదర్శి గుమ్మడేల్లి వెంకన్న, సలహాదారు ఎస్ఎన్ చారి, కాంబోజ మహేందర్, బయ్యని రాజు, టి.ఉప్పలయ్య, మెరుగు మల్లేశం, బోళ్ళ హనుమంతు, ఈ.రాంప్రసాద్, సజ్జనం మనోహర్, కూరెళ్ల యాక స్వామి, పుట్ట సైదులు, ఆవుల సైదులు, బాబు చారి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటుహక్కుకు నమోదు చేసుకోవాలి



మోతె, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటుహక్కుకు నమోదు చేసుకోవాలని జడ్పిటిసి పి.పుల్లారావు,తహశీల్దార్ ప్రకాష్ రావు అన్నారు. గురువారం ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా మండల సమాఖ్య కార్యాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. మండల స్థాయిలో ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి రాఘవపురం ఎక్స్ రోడ్, ద్వితీయ బహుమతి రాంపురం తండా, తృతీయ బహుమతి మోతె కు చెందిన మహిళలు గెలుచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం నరసింహ, సీసీలు సీనయ్య, రామకృష్ణ, శేఖర్, వెంకటలక్ష్మి వివోఏలు పాల్గొన్నారు.

## దైవ చింతన తోనే మానసిక ప్రశాంతత

**జనగాం ఉపేందర్‌రెడ్డి**



ఆలేరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆలేరు మండల కేంద్రం కొల్లూరు గ్రామంలో జనగం ఉపేందర్‌రెడ్డి జనగాం సుశీల నర్సింహా రెడ్డి జ్ఞాపకార్ధాలతో పోచమ్మతల్లి గుడ కి తన సొంత నిధులతో మూడు లక్షల 50 వేల రూపాయలతో నిర్మాణాన్ని విగ్రహాలను ప్రతిష్ట స్టాభిమా చేసి జనగాం ఉపేందర్రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ కొల్లూరు గ్రామ ప్రజలు పోచమ్మ తల్లి దీవెనలతో ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచి పిల్లలమర్రి శంకరయ్య, జైపాల్‌రెడ్డి,గాజుల వెంకటేష్,మహేందర్,గ్యాదపాక దన్నయ్య,గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా భాగస్వాములు కావాలి



ఆలేరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏల్లు పూర్తి అయిన సందర్భంగా ప్రధాని మోడీ ఢిల్లీలో చేపడుతున్న స్వాతంత్ర్య ఆర్మీ జవాన్లకు, అమర వీరులకు స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేస్తూ ఆర్మీ వీరుల స్మృతి వనం, అమృతతవాటికల నిర్మాణం కోసం గురువారం ఆలేరు మండలకేంద్రంలో కొలనుపాక గ్రామంలో చేపట్టిన మేరీ మాటి..మేరా దేశ్ కార్యక్రమంలో దేశ ప్రజలందరూ భాగ స్వాములై విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూదగాని హరిశంకర్‌గౌడ్ కోరారు. ముందుగా స్థానిక సోమేశ్వర స్వామిఆలయంలో, జైన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరిగి మట్టిని సేకరించారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దుసరి రాఘవేంద్ర,ఉపాధ్యక్షులు అంకం రాజు,జిల్లా మహిళా మోర్చా కోశాధికారి లక్ష్మి, శక్తి కేంద్రాల ఇన్చార్జ్ పేరాల శంకర్,బీజేవైఎం మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్‌గౌడ్, నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్‌పార్టీలోకి చేరికలు



హుజూర్‌నగర్ టౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నుండి నాయుకలు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో నూతన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫణిగిరి గుట్ట వద్ద నివాసం ఉంటున్న 100 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. గతంలో జరగని అభివృద్ధి హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని ఎంతోగానో అభివృద్ధి చేశానన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాధ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు ఆవశ్యకత రంగవల్లిని పరిశీలించిన ఆర్డీవో



పెన్‌పహాడ్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు ఓటు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట ఆర్డీవో వీరబ్రహ్మాచారి కోరారు. గురువారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంగవల్లి కార్యక్రమాన్ని ఆర్డీవో పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఓటర్ జాబితాలో తప్పులు ఉంటే సరిచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల స్థాయి రంగవల్లి కార్యక్రమంలో గెలుపొందిన విజేతలు అనాజిపురం గ్రామానికి చెందిన చెన్ను పద్మ ప్రథమ, మహ్మదాపురం గ్రామానికి చెందిన కె. విజయ, ది ్వతీయ, పెన్‌పహాడ్ గ్రామానికి చెందిన సిహెచ్. మమత తృతీయ బహుమతిని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి, ఇంచార్జి ఎంపిడివో బాణాల శ్రీనివాస్, ఎపిఎం అజయ్‌నాయక్, సీసీలు చెన్నయ్య, సైదయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన సా ్వతంత్ర్య సమరయోధురాలు ధనియాకుల లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబాన్ని బిజెపి నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్బంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అరుణ్‌రావు, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కట్కూరి కార్తీక్‌రెడ్డి, సలిగంటి వీరేంద్ర, మధు, నారబోయిన అప్పయ్య, నంద్యాల సైదులు, గట్ల ఉమేష్, మీర్ అక్బర్, ఆరూరి శివ, తుమ్మలపల్లి భాస్కరాచారి, బిట్టు నాగరాజు, గుడిసె వెంకన్న, కొప్పుల క్రాంతిరెడ్డి, సలీం పాషా, బూర లక్ష్మణ్‌గౌడ్, జోగం సాయి, బొమ్మెర నరేష్‌గౌడ్, హరికృష్ణ, కరుణాకర్, గణేష్‌లు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



మండలంంలోని వివిధ గ్రామాల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మండల పరిధిలోని అనంతారం గ్రామంలో మామిడి జ్ఞాన ప్రసూన, మామిడి యశోదన్ చిన్ని కృష్ణుడిగా వేషదారణ గావించి పలువురిని అలరించారు. వివిధ గ్రామాల్లో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ప్రజలకు జడ్పీటీసి మామిడి అంజయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, ప్రజాప్రతినిధులు శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

## అఖిలపక్ష నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

మోత్కూరు ప్రభాతవార్త:



ఆక్రమణకు గురైన మోత్కూరు పాత బస్టాండ్ కూరగాయల మార్కెట్ స్థలాన్ని కాపాడాలంటూ నిరసన తెలియజేసిన మోత్కూర్ అఖిలపక్షం నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, గుండెగోని రామచంద్రు, అన్నెపు వెంకట్, గడ్డం నరసింహ, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పుల్కరం మల్లేష్, బొల్లు యాదగిరి, బయ్యని రాజు, సజ్జనం మనోహర్, మరాటి అంజయ్య, గడ్డం లక్ష్మయ్య, బోడ శ్రీనులపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తున్నారని, అట్టి నిర్మాణం అక్రమమని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ ప్రభుత్వ స్థలాన్ని కాపాడాల్సిన అధికారులు అక్రమనదారులకు వత్తాసు పలుకుతూ ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారని, ఇలాంటి అక్రమ కేసులకు భయపడబోమని, రాబోయే ఎన్నికలలో ప్రజలే మీకు తమ ఓటుతో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. పోలీసులు అఖిలపక్ష నాయకులపై పెట్టిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని అఖిలపక్షం తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పాల్గొని అక్రమంగా పెట్టిన కేసులను భయపడబోమని, ముందు ముందు ప్రభుత్వ అక్రమాలపై ఇంకా గట్టిగా కొట్లాడుతామని అన్నారు.

## రాజాపేట శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని అతి పురాతన, మహిమాన్విత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠంలో బుధవారం రాత్రి శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు సాంప్రదాయ బద్ధంగా, ఘనంగా జరిగాయి. ఆలయ అర్చక స్వాములు మఠంల సత్యనారాయణ దాస్ మహంత్, రామేశ్వర్ దాస్ మహంత్‌లు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ స్వామివారిని పంచామృతాలలో అభిషేకించిన తర్వాత ప్రత్యేకంగా అలంకరించారు. భజనలు భక్తి గీతాలతో ప్రాంతమంతా మార్మోగింది. మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు. ప్రతి ఏటా ఆలయంలో జరిగే జన్మాష్టమి వేడుకలకు భక్తులు ఈసారి కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొక్కులు చెల్లించుకున్నారు.

# బీసీలకు రాజ్యాధికారం ప్రాధాన్యత కల్పించని పార్టీలను ఓడించాలి

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**

బీసీలకు రాజ్యాధికారంలో ప్రాధాన్యత కల్పించని పార్టీలను ఓడించాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం మండల కేంద్రంలోని కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడుతూ .. బీసీలకు రాజ్యాధికారంలో ప్రాధాన్యత కల్పించాలని, దాదాపు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలలో మెరుగైన అవకాశాలు కల్పిస్తేనే వెనుక బడిన తరగతుల అభివృద్ధి చెందే అవకాశం ఉందని, అన్ని పార్టీల బీసీలకు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ స్థానాలలో జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్‌లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. భువనగిరి అసెంబ్లీ స్థానం కూడా బీసీలకే కేటాయించాలని కోరారు. అగ్రకుల రాజకీయ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ముసునూరి యాదగిరి, చింతకింది రమేష్, ముశం మధు, జోగు శ్రీను, కుక్క బాలనర్సింహా, గోరికంటి రామకృష్ణ, డబ్బికారి హరి, పోవానది శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ వెంటే ఉంటా బీఆర్ఎస్ పార్టీని వీడేది లేదు

## కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**భువనగిరి, ప్రభాతవార్త ::**

ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి ఆ పార్టీలో చేరానని ఇక భవిష్యత్తులో పార్టీని, కేసీఆర్‌ను వీడేది లేదని కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుండి టీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆయన తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతానని వస్తున్న ఊహా గానాల నేపథ్యంలో కుంభం అనిల్‌రెడ్డి ఈ విధంగా స్పందించారు. స్వతంత్ర్య సమరయోధులు, కామ్రేడ్ స్వర్గీయ రావి నారాయణరెడ్డి వర్ధంతి సందర్భంగా నాగిరెడ్డిపల్లి గ్రామంలో రావి స్మారక స్థూపం వద్ద జరిగిన వర్ధంతి సభలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. తిరిగి కాంగ్రెస్ పార్టీలో తాను చేరుతానని జరుగుతున్న ప్రచారాలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడానికి కంకణ బద్దులై అనేక సంక్షేమ పథకాలను చేపట్టి దేశంలో అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రంగా తీర్చిదిద్దిన కేసీఆర్ అభివృద్ధిని చూసి పార్టీలో చేరానని తెలిపారు. మీడియా వాస్తవాలను వక్రీకరిస్తూ వార్తలు రాయడం సమంజసం కాదని తప్పుడు ప్రసారాలను ఇకనైనా ఆపాలని అనిల్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తాను ఎదుగుదలను ఓర్వలేక కొందరు ప్రచారం చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో పాటు టీఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలు గందర గోళానికి గురి కావద్దని తీసుకున్న నిర్ణయం ప్రకారం టీఆర్ఎస్ పార్టీలో కొనసాగి తమ వంతు కర్తవ్యంగా రాష్ట్ర అభివృద్ధి, భువనగిరి అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని అన్నారు. ఈ సమావేశంలో వలిగొండ ఎంపీపీ నూతి రమేష్, భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల తదితరులు పాల్గొన్నారు.



# రావినారాయణరెడ్డిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయం

**భువనగిరి ప్రభాతవార్త:**

భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం. కుల నిర్మూలన కోసం భూస్వామ్య రాచరిక దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి నైజాం రజాకార్లను తరిమికొట్టిన కామ్రేడ్ రావి నారాయణరెడ్డి ఆశయాలను నెరవేర్చడానికి భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ కృషి చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. రావి నారాయణరెడ్డి 33వ వర్ధంతి సందర్భంగా నాగిరెడ్డిపల్లిలో జ్ఞాపకార్థంగా నిర్మించిన స్మారక స్థూపం వద్ద జరిగిన సభకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ.. వందల ఎకరాలు సొంత భూములు నిరుపేదలకు పంపిణీ చేసి భారత పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో నెహ్రూ కంటే అత్యధిక ఓట్లు సాధించి చరిత్ర సృష్టించారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపించిన అమరులను గుర్తు చేయకపోవడం హేయమైనదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రావి నారాయణరెడ్డి పేరు గుర్తుండే విధంగా జిల్లాలో నిర్మిస్తున్న రిజర్వాయర్లకు అలాగే కలెక్టర్ కార్యాలయానికి పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులో ప్రధాన కూడలి ప్రదేశంలో రావి నారాయణరెడ్డి కాంస్య విగ్రహం పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ.. తప్పనిసరిగా భువనగిరి బొల్లెపల్లిలో కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. రావి నారాయణరెడ్డి ఈ ప్రాంతినికే కాకుండా దేశానికే గొప్ప నాయకుడని, వారి పోరాటం, వారి త్యాగాలు చిరస్మరణీయంగా ఉంటాయని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి.ఇమ్రాన్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబితా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వస్తువుల అభిలాష్, ఉప్పల శాంతికుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, రావి కుటుంబ సభ్యులు రావి ప్రతిభ, రావి రిషికేశ్‌రెడ్డి, రావి వేణుగోపాల్‌రెడ్డి, రావి సురేందర్‌రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు ఎలగందుల అంజయ్య, గాదె గాని మాణిక్యం, సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, ఏఐటీయుసీ నాయకులు దాసరి లక్ష్మయ్య, సామల శోభన్‌బాబు, రాణా, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# భారత్ జోడో యాత్రకు మద్దతుగా కాంగ్రెస్ భారీ ర్యాలీ

**భువనగిరి ప్రభాతవార్త:**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘీభావంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి ముందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ సోనియాగాంధీ జిందాబాద్, రాహుల్ గాంధీ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాఉల చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ.. దేశ ప్రజలను ఏకం చేయాలని ఆలోచనతో రాహుల్ గాంధీ జోడో యాత్రని చేపట్టారని అన్నారు. జోడో యాత్ర ద్వారా బీజేపీ గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని అన్నారు. అందుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తంగిల్లపల్లి రవికుమార్, పంజాల రామాంజనేయులు గౌడ్, బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిట్ట మల్లారెడ్డి, సురేందర్, వెంకట్, పిట్టల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.






# సాధన హై స్కూల్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**భువనగిరి ప్రభాతవార్త:**



స్థానిక సాధన ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిన్ని కృష్ణుని గోపికల వేషాధారణలతో కోలాటాలు, డ్యాన్స్‌లతో అందరినీ ఆకట్టుకున్నారు. ఆనందోత్సవాల మధ్య ఉట్లు కొట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జిట్ట ధనాప్ రెడ్డి మాట్లాడుతూ.. మానవ జీవితం శ్రీ కృష్ణుడి మాయ లీలలతో ముడిపడి ఉన్నదని పేర్కొన్నారు. మహాభారతంలో శ్రీకృష్ణుడు అర్జునునికి చేసిన గీతోపదేశం సమస్త మానవాళికి అద్దం పడుతుందని అన్నారు. ఏ పురాణ ఇతిహాసాలైనా మానవాళి మనుగడకు పునాదులు వేశాయని అన్నారు. ప్రిన్సిపాల్ జిట్ట సంగీత మాట్లాడుతూ.. గోపికల నృత్యాలు శ్రీ కృష్ణుల ఉట్లు బాగా ఆకట్టుకున్నాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులు ఎంతో అనుభూతిని పొంద ఇతిహాసాలను తెలుసుకొని సక్రమమైన మార్గంలో నడవడానికి దోహద పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుట్ట రవి, మలిపెద్ది వెంకట్రెడ్డి, సిహెచ్.భవాని, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళ మెడలోని తాడు అపహరణ

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**

మండలంలోని జిబ్లాక్‌పల్లి గ్రామానికి చెందిన 70 సంవత్సరాల గల వృద్ధురాలైన చిలుకూరి లక్ష్మమ్మ గురువారం మధ్యాహ్నం చెరువు కట్టపై పెండ వేసుకోవడానికి నడుచుకుంటూ వెళ్తుండగా అటువైపుగా వస్తున్న రెడ్ కలర్ గ్లామర్ బైక్‌పై హెల్మెట్ పెట్టుకుని వచ్చిన ఒక వ్యక్తి చిన్న కొండూరు ఎలా వెళ్ళాలని లక్ష్మమ్మను అడుగుతూ వెంటనే తన మెడలో ఉన్న బంగారు తాడును గుంజడానికి ప్రయత్నించగా వృద్ధురాలు కేకలు వేసింది. దీంతో అక్కడే కృష్ణాష్టమి వేడుకల కోసం ఏర్పాటు చేస్తుండగా కేకలు విని వెంటనే పరిగెత్తుకుని రాగా అటు నుండి వెంటనే బైక్‌పై ధోతిగూడెం వైపు పారిపోయాడు. ఎంత ప్రయత్నించగా దొరకకపోగా పోలీసులకు సమాచారం అందించగా ఏసీపీ మొగులయ్య సీఐ మహేష్, ఎస్సై విక్రంరెడ్డి వెతకడానికి రెండు బృందాలుగా విడిపోయి ప్రయత్నిస్తున్నారు. సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు

# నిధులు మంజూరుపట్ల హర్షం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో చింతకోలు బావి వద్ద నూతనంగా నిర్మించబోయే చెక్ డ్యాం కోసం రూ.1కోటి 14 లక్షల నిధులు మంజూరుపై మాజీ సర్పంచ్ పల్లెపాటి బాలయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల కష్టాలు చూసి అడిగిన వెంటనే నిధులు మంజూరి చేయించిన ప్రభుత్వ విఫ్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి మహేందర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లెపాటి మాధవులు, గ్రామశాఖ అధ్యక్షులు పుచ్చుల జహంగీర్, కరే సత్తయ్య, కరే సత్తయ్య, రైతు సంఘం అధ్యక్షులు గోపగాని గోపాల్, ఇండ్ల వెంకటేశం, చెక్క వెంకటేశం, ఉడత బాలరాజ్‌తో పాటు గ్రామ రైతులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రశాంత వాతావరణంలో ముత్యాలమ్మ జాతరను జరుపుకోవాలి

*హుజూర్‌నగర్ టౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త*

ఈ నెల 10, 11 తేదీలలో హుజూర్‌నగర్‌లో జరగనున్న ముత్యాలమ్మ జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని డిఎస్పీ ప్రకాష్ అన్నారు. గురువారం పట్టణంలోని సీఐ కార్యాలయంలో ముత్యాలమ్మ జాతర నిర్వాహణ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో డిఎస్పీ ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ముత్యాలమ్మ జాతరను హుజూర్‌నగర్ ప్రజలు అతి పెద్ద పండుగగా జరుపుకుంటారని, దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాతర నిర్వహణ కమిటీ సభ్యులు సౌకర్యాలు కల్పించాలన్నారు. సుమారు 50 వేల మంది భక్తులు హాజరు కానున్న ముత్యాలమ్మ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలు, భక్తులు పోలీస్ వారికి సహకరించి ముత్యాలమ్మ జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ రామలింగారెడ్డి, ఎస్ఐ హరికృష్ణ, ముత్యాలమ్మ జాతర నిర్వాహణ కమిటీ సభ్యులు గుండా రమేష్, కంచర్ల అరవిందరెడ్డి, దొడ్డా నర్సింహారావు, వేముల నర్సయ్య, తండు ప్రసాద్, బెల్లంకొండ అమర్, ఇందిరాల నాగరాజు, నారబోయిన నర్సింహారావులు పాల్గొన్నారు.



**లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలి:**

ఈ నెల 9న నిర్వహించనున్న జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలని డిఎస్పీ ప్రకాష్ అన్నారు. హుజూర్‌నగర్ కోర్టు పరిధిలో సుమారు 4 వేలకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని పోలీస్, న్యాయశాఖ సమన్వయంతో పనిచేసి కేసులు రాజీపడేలా కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు.

# ప్రజల్లో దేశభక్తి, సమైక్యత భావం ఏర్పడేందుకే నా మట్టి నాదేశం కార్యక్రమం

*మోత్కూరు ప్రభాతవార్త:*

ఆజాదీక అమృత మహోత్సవంలో భాగంగా నా మటి నా దేశం కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటి నుండి చిటికెడు మట్టిని సేకరించి ఢిల్లీలో అమృతవాటికను నిర్మిస్తారు. గురువారం తెలంగాణ మలిదశ అమరుడు శ్రీకాంత్ చారి పోడిచేడు గ్రామంలో ప్రారంభించి ప్రతి ఇంటి నుండి మట్టిని సేకరించే కార్యక్రమంలో తుంగతుర్తి ఇన్చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య హాజరై మాట్లాడుతూ ... ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత భావం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు నెంబర్ కొనతం నాగార్జున రెడ్డి, జిల్లా నాయకులు, ఇంచార్జ్ గౌరు శ్రీనివాస్, మున్సిపల్ శాఖ అధ్యక్షులు భయ్యని రాజు, నాయకులు దీటి సందీప్, ప్రధాన కార్యదర్శి మేడబోయిన యాదగిరి, సజ్జనం మనోహర్, నర్సింగ్ మహేష్, గుంటి సతీష్, గుదే మధుసూదన్, తిరుమలేష్, పొడిచేడు బూత్ అధ్యక్షులు అధ్యక్షుడు బాల నరసయ్య, బండ నరసింహా, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌లోకి స్వచ్ఛందంగా భారీ చేరికలు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నివాసంలో ఆలేరు నియోజకవర్గంలో మోటకొండూరు ఆలేరు మండలాల నుంచి మాటూరు పిట్టలగూడెం, తుర్కగూడెం గ్రామాల నుంచి 500ల మంది కాంగ్రెస్ బీజేపీ పార్టీలకు రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గొంగిడి మహేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో ప్రతిరోజు వేలాదిగా కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు అని అన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో సుమారు తొమ్మిది వేల మంది వివిధ పార్టీలకు చెందిన వారు నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు మాటూరు గ్రామం నుంచి బైరపాక ఉప్పలయ్య, బీజేపీ సీనియర్ నాయకులు, తుర్కగూడెం గ్రామం నుంచి అందె నరేష్ కాంగ్రెస్ యూత్ మాజీ ప్రెసిడెంట్, అందె నర్సింగరావు కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు, కొత్త శేఖర్ యువ నాయకులు, రామాజీపేట నుంచి పెరుమళ్ళ ముత్యాలు గ్రామ కాంగ్రెస్ గౌరవాధ్యక్షులు, పిట్టల గూడెం నుంచి కమల విజయ్‌తోపాటు తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బొట్ల యాదగిరి మోటకొండూరు మండల పార్టీ అధ్యక్షులు, శ్రీకాంత్ రెడ్డి మదర్ డైరీ చైర్మన్, పైళ్ళ ఇందిరా సత్యనారాయణ రెడ్డి ఎంపీపీ, ఇల్లందుల మల్లేష్ గౌడ్ వైస్ ఎంపీపీ, సిహెచ్.శ్రీధర్‌రెడ్డి గ్రామ శాఖ చాడ.టి ఆశయ గ్రామ శాఖ అధ్యక్షులు, ఎగిడి ఎట్టమ్మ చాడ సర్పంచ్, మొగిలిపాక తిరుమల రమేష్ రామాజీపేట సర్పంచ్ స్వప్న స్వైలాబ్ రెడ్డి మాటూరు సర్పంచ్, ఆరే స్వామి మండల జనరల్ సెక్రెటరీ, గడ్డమీద రవీందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.





# సంఘీభావ భారత్ జోడో యాత్ర చేపట్టిన బీర్ల ఐలయ్య

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట పట్టణంలో భారత్ జోడో యాత్రకు సంఘీభావంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి పాదాల వరకు పాదయాత్ర చేశారు. ముందుగా అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మొదటి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా యాదగిరిగుట్టలో పాదయాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. భారత దేశ ప్రజలను ఏకం చేయాలనే ఆలోచనతో జోడో యాత్ర చేపట్టారని, అటుదేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తప్పక వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



## హుజూర్ నగర్ వార్త



# రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో యువత ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్యాణ్ కృష్ణ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో స్వతంత్ర్య సమర యోధులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు రావి నారాయణ రెడ్డి 33వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి తెలంగాణలో నిజాం రాజరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణను భారత దేశంలో విలీనం చేయడం కొరకు సాయుధ పోరాటం ద్వారా తెలంగాణ ప్రజలను సమీకరించి అనేకను నిర్వహించిన చరిత్ర రావి నారాయణరెడ్డి అని, అదేవిధంగా భూ స్వామ్య కుటుంబంలో పుట్టి తన స్వంత గ్రామం బొల్లె పల్లిలో ఉండే వందల ఎకరాల భూమిని హరిజన, గిరిజన బడుగు బలహీన వర్గాలకు పంచిన గొప్ప నాయకుడు అన్నారు. వారి మార్గంలో యువత ప్రయాణించాలని, ఈ ప్రాంతంలో నేటికి అపరిష్కృతంగా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సీడవేరు దుర్గయ్య, మాజీ మండల కార్యదర్శి కులకుంట్ల సత్యనారాయణ, జమాలు, ఎస్‌కే.షాల్, భూమయ, పెద్దులు మల్లయ్య, యాదమ్మ, కిషన్, బగవంతు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, రాత్రి వేళలో పనిచేస్తూ పాము కాట్లకు, ప్రమాదాలకు గురౌతున్న కార్మికులకు టార్చ్ లైట్, హెల్మెట్ ఇవ్వాలని, ఈనెల 11న ఎస్‌సీ ఆఫీస్ ముందు ధర్నా జయప్రదం చేయాలని మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటీయు) జిల్లా అధ్యక్షులు సిహెచ్.శీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం తుర్కపల్లి సిఐటియు ఆఫీసులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హాజరైన సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ.. మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు పాత పద్ధతిలో ప్రాజెక్ట్‌లలో పని చేసే జీఓ 45 ద్వారా ప్రస్తుతం వేతనాలు కేవలం 10వేల లోపు మాత్రమే ఇస్తున్నారని, కానీ జీఓ నెం 60 ప్రకారం స్కిల్డ్ వర్కర్స్‌కి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం, మిషన్ భగీరథ జిల్లా నాయకులు సిహెచ్.మల్లేష్, కుమారస్వామి, సత్యనారాయణ, సిహెచ్.మహేష్, కే.శ్రీకాంత్, సురేష్, సతీష్, రాజు, భాస్కర్, కృష్ణంరాజు, పట్నాయక్, ప్రవీణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంలో గొర్రెలు మృతి

*గుండాల ప్రభాతవార్త:*

మండలంలోని పెద్ద పడిశాల గ్రామంలో గురువారం సాయంత్రం రావుల అంజి రాజు అనే గొర్ల కాపరికి చెందిన 2 గొర్రెలు విద్యుత్ ప్రమాదంలో చనిపోయాయి. ఉదయం మేతకని తోలుకొని వెళ్ళిందగా గ్రామంలోని బొడ్రాయి సమీపంలో ఉన్న సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్ ఎర్త్ వైరు, స్టే వైరు తగిలి విద్యుత్ సరఫరా కావడంతో రెండు గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. తక్షణమే ఎర్త్, స్టే వైర్‌లు కరెంట్ సప్లై కాకుండా చర్యలు తీసుకొని ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ రావుల మల్లేశం జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

# వాసవి డైమండ్స్, వనిత గోల్డెన్ బర్డ్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

తుంగతుర్తి 07 ప్రభాతవార్త

వాసవి డైమండ్స్ వనిత గోల్డెన్ బర్డ్స్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో గవర్నర్ అధికార పర్యటన మేరకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న సాయిబాబా ఆలయంలో బాబాకి అభిషేకంతో పాటు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గోసేవా కార్యక్రమం కింద గోవులకు 50 కేజీల తవుడు దాన అందజేశారు. వెంపటిలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కోసం వాటర్ ట్యాంక్ బహుకరణ చేసి ఇటీవల రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన ప్రదానోపాధ్యాయురాలు వెంకటనర్సమ్మకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కోర్టు నందు కక్షిదారుల కోసం 4 సిమెంట్ బెంచీలు బార్ అసోషియేషన్‌కు అందజేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసి కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. గర్భిణీ మహిళలకు సీమంత కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. విశ్రాంతి ఉద్యోగుల భవనం కోసం పదివేల రూపాయలు విలువ గల మెటీరియల్‌ను



అందజేశారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ స్టార్ కెసిజిఎఫ్ గురుమూర్తి, జిల్లా ఉత్తమ మహిళ శ్రీలక్ష్మి, కేబినెట్ సెక్రటరీ సతీష్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కెసిజిఎఫ్ గుండా శ్రీధర్, ఆర్ఈసి కలకోట లక్ష్మయ్య, సెక్రటరీ సిల్వర్ స్టార్ కెసిజిఎఫ్ లక్ష్మి, కృష్ణ, వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు వీణ వినయ్, వాసవి క్లబ్ అధ్యక్షులు ఒరుగంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తల్లాడ శ్రీనివాస్, సత్యనారాయణ, సంతోష్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

తుంగతుర్తి 07 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు మండల పరిధిలోని వెంపటి గ్రామంలో గురువారం భూమి పూజ చేశారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణగౌడ్, స్థానిక నాయకులు, అంబేద్కర్ యువజన కమిటీ సభ్యులతో కలిసి కొబ్బరికాయ కొట్టి నూతన విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచన విధానాలే ఎస్సీ,ఎస్టీ, బిసి మహిళల అభ్యున్నతికి బంగారు బాటలు వేసిందని అన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లో నడిచి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండగాని వీరస్వామి, ఉప సర్పంచ్ భాషబోయిన వెంకన్న, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు నవీన్, మాజీ సర్పంచ్ నాగయ్య, బిఆర్ఎస్



గ్రామశాఖ అధ్యక్షులు హరీష్, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు చిటపాక చరణ్, ఎస్ఎంసి చైర్మెన్ అంబేద్కర్, ఎల్లయ్య, సుధాకర్, పరుశరాములు, వీరయ్య, మురళి, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, యువకులు, మేధావులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చాల్సిందే

గుండాల ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధుల, అధికారులదేనని ఎంపీపీ తాండ్ర అమరావతి శోభ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డిసెంబర్ 11, 2018లోపు రూ.లక్ష పంట రుణాలు పొందిన రైతుల రుణాలను మాఫీ చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించిన నిధులు సైతం రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా సాంకేతిక కారణాలు ఏర్పడితే బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి రైతుల సమస్యలను పరిష్కారం దిశగా చొరవ చూపాలని ఎంపీపీ ఆదేశించారు. త్వరలోనే గృహలక్ష్మి పథకం కింద గూడు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తుందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే బాధ్యులపై శాఖపరమైన చర్యలు తీసుకునేలా ఆ శాఖ ఉన్నతాధికారులకు నివేదికలు పంపించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సీతారాంపురం సర్పంచ్ మలిపెద్ది మాధవి మాట్లాడుతూ.. గత సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు ప్రతి గ్రామంలో పర్యటించి విద్యుత్ సమస్య పరిష్కారానికి కృసి చేస్తామని అన్నారని, నేటికి విద్యుత్ శాఖ సమస్యలు పరిష్కరించలేదని, సమస్యలు అలాగే ఉన్నాయని సభలో ఆవేదనను వ్యక్తం చేశారు. మండల వైద్యాధికారి డాక్టర్ హైమావతి మాట్లాడుతూ.. గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే ప్రత్యేక మహిళ వైద్య సేవలకు ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, ఇదే విధంగా ప్రజాప్రతినిధులు సహకరించాలని, మండలంలోని సీతారంపురం గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం మంజూరు అయినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, తహసిల్దార్ ఎన్.జల జకుమారి, ఎంపీడీఓ జి.శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మహేశ్వరం, మహేందర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఆలయానికి సేవలు అందిస్తున్న ఆర్యవైశ్యులకు సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని మహిమాన్విత, సకల దేవత నిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిర ఆలయానికి సేవలందిస్తున్న వారిలోని ఇద్దరు ఆర్యవైశ్యులు అయిన మార్త జగదీశ్వర్ బుడుమ సత్యనారాయణలను గురువారం సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. గురుకుల పాఠశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, సింగారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాశెట్టి శ్రీనివాసులు ఇతరులు చేనేత శాలువాలతో సత్కరించి, మిఠాయి పంపిణీ చేశారు. మొదటగా ఆలయంలోని దేవతామూర్తులకు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఆశీర్వాదము పొందారు. ఆలయానికి నిధుల సేకరణలో మార్త జగదీశ్వర్, బుడుమ సత్యనారాయణలు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని, ఆ రెండు కుటుంబాలను భగవంతుడు చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, సింగారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాశెట్టి



శ్రీనివాసులు, నాల్ల శఖ్రర్, నంగునూరు రాజు, బెజగం సత్యనారాయణ, బెజగం చంద్రశేఖర్, ఉప్పల శ్రీనివాసులు, ఉప్పల రమేష్, పెంట వెంకటేశం, చామకూర భద్రయ్యలు పాల్గొన్నారు.

## తుంగతుర్తి




# విదేశాలకు తపాలా పార్సెల్ సర్వీసెస్ ప్రారంభం

జాజిరెడ్డిగూడెం 07 ప్రభాతవార్త



తపాలా కార్యాలయంలో విదేశాలకు పార్సెల్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు తపాలా అధికారి ఈస్ట్ జోనల్ ఇన్స్‌ఫెక్టర్ గౌని సురేష్ తెలిపారు. తపాలా సిబ్బంది ఆధ్వర్యంలో వినియోగదారులకు విదేశాలకు పంపే పార్సిల్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో వినియోగదారులు విదేశాల్లో ఉండే తమ బంధువులకు ఇతర అవసరాలకు తపాలా ద్వారా పార్సిల్ పంపుకునే వెసులుబాటును తపాలా శాఖ ఈ నెల 1 నుంచి అమలు చేసిందన్నారు. వినియోగదారులు తమ జిఎస్టీ నెంబర్ పాన్ కార్డుతో ఎగుమతి, దిగుమతి కోడ్ రిజిస్ట్రేషన్ చేయించుకోని కరెంటు బ్యాంకు ఖాతా అనుసందానంతో ఇంటి నుంచి వెబ్ పోర్టల్ ద్వారా పార్సిల్ బుక్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. తపాలా సిబ్బంది వినియోగదారుల నుంచి పార్సిల్ తీసుకుని విదేశాలకు పంపిస్తారన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్, ఇతర తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

జాజిరెడ్డిగూడెం 07 ప్రభాతవార్త



పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ అర్జున్ కోరారు. గురువారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో 110 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఉచితంగా అందించే గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విఎల్ఓ పద్మ, సిబ్బంది ఏకస్వామి, రైతులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీని 2023వరకువర్తింపజేయాలి

నాగారం 07 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీని 2023 సంవత్సరం వరకు వర్తింపజేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కడియం కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆకాల వర్షాలకు రైతుల పంట నష్టం కలిగి ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మొక్కబడిగా 2018 వరకే రుణమాఫీని వర్తింప చేయడం బాధాకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడపూరి వెంకటేశ్వర్లు, వెంకన్న, మారయ్య, భిక్షం, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో రావి నారాయణరెడ్డి వర్ధంతి

రాజాపేట ప్రభాతవార్త:

రావి నారాయణరెడ్డి 31 వర్ధంతి సందర్భంగా రాజాపేట మండలం పార్టీ కార్యదర్శి చిగుళ్ల లింగం ఆధ్వర్యంలో గురువారం వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రావి నారాయణరెడ్డి రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి దున్నేవానికి భూమి కావాలని వందలాది ఎకరాల భూములను పంచిన చరిత్ర ఆయనకు దక్కిందన్నారు. ఆనాడు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డిల ఆధ్వర్యంలో సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి వెట్టి చాకిరి విముక్తి కావాలని సమసమాజ స్థాపన కోసం దోపిడి లేని రాజ్యం కోసం గ్రామాలలో భూస్వాముల దొరల ఆగడాలకు వ్యతిరేకంగా నిజాం ప్రభువును గద్దించడంలో ముఖ్యపాత్ర పోషించినటువంటి మహానీయుడు రావి నారాయణరెడ్డి అని జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు కొల్లూరి రాజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి చిగుళ్ల లింగం, కోయరాజు, రామచంద్రం, మూల పోచయ్య, బొద్దుల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సింహగర్జన విజయవంతం చేయండి



చింతలమానేపల్లి, ప్రభాతవార్త :

చింతలమానేపల్లి మండల కేంద్రంలో గురువారం బీసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ ఆధ్వర్యంలో బీసీల సింహగర్జన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాలుతూ బీసి సంక్షేమ సంఘగం జిల్లా అద్యక్షుడు డాక్టర్ రూప్నాక్ రమేష్ ఆదేశాల మేరకు ఈనెల 10న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే బీసి సింహ గర్జనని విజయవంతం చేయాలని జనాభా 60 శాతం ఉన్న బీసిలు రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసిలకు 60 శాతం సీట్లు కేటాయించి సీఎం సీటు బీసీలకు ఇవ్వాలని సామాజిక న్యాయం సబంద కులాలకు రాజ్యాధికారం దక్కాలని నినాదంతో ఈ సభ జరుగుతుందని ఈ సభలో బీసిల స్థితి గతులు రాజకీయ భవిష్యత్తు గురించి చర్చిస్తారని ప్రతీ బీసి బిడ్డ ఈ సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసి యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్ బీసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు లాహుకుమార్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేష్, మాజీ ఉప సర్పంచ్ ఉప్పుల మహేష్, బీసి కులాల నాయకులు భీంకరి నారాయణ, ఓలా అంజన్న, సాయికిరణ్ రాజన్న, రమేష్, పెద్దపెల్లి శంకర్, సత్తయ్య,హరికృష్ణ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు సన్మానించిన ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు

కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :



కోనేరు కోనప్పకు బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యే సీటు వచ్చిన సందర్భంగా సిర్పూర్ కాగజ్‌నగర్‌లోని ప్రైవేటు స్కూల్స్ కరెస్పాండెంట్‌లు గురువారం ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందించి శాలు వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుఫి హైస్కూల్ కరస్పాండెంట్ తాజోద్దీన్, కృష్ణవేణి హైస్కూల్ కరస్పాండెంట్ సురవర్ధన్, వీఐపీ స్కూల్ కరస్పాండెంట్ సంజయ్‌సింగ్, ప్రత్యూష కాన్వెంట్ స్కూల్‌కరస్పాండెంట్ బి. రాజేంద్ర ప్రసాద్, కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సోని ఖురేషి, స్మైల్ కిడ్ కరస్పాండెంట్ ప్రతీ జితేష్, బాలభారతి హై స్కూల్ కరస్పాండెంట్ వసీం, శ్రీవాణి విద్యా విహార్ చింతగూడ కరస్పాండెంట్ నానయ్య, ఎంఎస్ టాలెంట్ స్కూల్ బట్‌పల్లి కరస్పాండెంట్ మేరాజ్, బూరుగూడ స్ఫూర్తి హై స్కూల్ కరస్పాండెంట్ అజార్, న్యూ కేరళ కరస్పాండెంట్ మేరాజ్, విశ్వశాంతి హై స్కూల్ కరస్పాండెంట్ ప్రసాద్, ఎస్ఎస్ఆర్ హైస్కూల్ కరస్పాండెంట్ స్నేహాంషు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :



కృష్ణాష్టమి జన్మాష్టమి సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ద్వారకా నగర్ కాగజ్‌నగర్ పాఠశాలలో గురువారం శ్రీ శ్రీష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రబంధకారిని అధ్యక్షులు రాచకొండ గిరీష్, కార్యదర్శి పాలెపు మురళీ, హితైషులు చిలువేరు భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై కృష్ణాష్టమి ప్రత్యేకతను తెలియజేశారు. చిన్నారులు శ్రీకృష్ణుడు మరియు గోపలికల వేషధారణలతో అందరిని ఆకట్టుకున్నారు. విద్యా ర్థులు సాంస్కృతిక ప్రదన్శనలు ప్రదర్శించారు. అంతకు ముందు శ్రీకృష్ణుడి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా ద్వారకానగర్ వార్డు కౌన్సిలర్ బంక శివ ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చిన్నారుకలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, పూర్వ విద్యార్థులు, పోషకులు, ఆచార్య బృందం, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర అడహక్ కమిటి కన్వీనర్ ప్రభాకర్ యాదవ్ సూచన మేరకు టీఎన్‌జీఓఎస్ జిల్లా అధ్యక్షుడు ఎల్ రాజశేఖర్ ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల జిల్లా కార్యవర్గాన్ని ఎన్నికున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కె.నారాయణ, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ రఫీక్ హైమద్, కోశాధికారిగా సుధాకర్, ఉపాధ్యాక్షులుగా బి. శ్రీనివాస్,ఎం.లక్ష్మయ్య, పి.సుజాత, ప్రచార కార్యదర్శిగా బాపు, సంయూక్త కార్యదర్శిగా జె.కేశవ్, చంద్రయ్య, ఫాతిమాబేగం, కల్చరర్ కార్యదర్శిగా జె.మల్లయ్య, స్పోర్ట్స్ కార్యదర్శిగా డి.లక్ష్మిరాజు, సభ్యులుగా మురళీ, కుమారస్వామి, మమత, నవీన్‌రాజ్, జ్యోత్స్నలను ఎన్నుకున్నారు.

# లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకోవడానికి సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని జడ్పీ చైర్మన్ కోవలక్ష్మి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని జడ్పీ క్యాంపు కార్యాలయంలో ఆసిఫాబాద్ మండలం లోని హుడ్కో కాలనీకి చెందిన జంజిరాల శ్రీనివాస్‌కు సీఎం



సహాయ నిధి నుండి మంజూరైన రూ. 60 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జడ్పిచైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిటిసి రాము

**తంగళపల్లి, ప్రభాతవార్త :** సిరిసిల్ల రూరల్ సిఐ సదన్ కుమార్‌ను తంగళపల్లి మండలం చిన్నలింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహులపల్లె గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గ్యాదనవేణి పర్శరాములు, యాదవ సంఘం అధ్యక్షుడు ద్యాగ తిరుపతి తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కోనేరు

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణానికి బీఆర్ఎస్ నాయకుడు రవి మాతృమూర్తి గత



కొన్ని రోజుల క్రితం మృతిచెందగా విషయం తెలుసుకున్న కోనేరు చారిటబుల్‌ట్రస్టు చైర్మన్ కోనేరు వంశీ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రఘాడసానుభూతి తెలిపారు. అదే విధంగా పట్టణంలోని నౌగాం బస్తీకి చెందిన వెంకటేష్ తండ్రి గత కొన్ని రోజుల క్రితం మృతిచెందగా విషయం తెలుసుకున్న కోనేరువంశీ గురువారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ప్రరమార్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కళ్యాణ్, వంశీ, కార్యకర్తలు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :





కాగజ్‌నగర్ మండల వ్యాప్తంగా గురువారం శ్రీ కృష్ణజన్మాష్టమి వేడుకలను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయాన్నే ప్రజలు ఆయా ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో చిన్నారులు ఉట్టిని కొట్టి ఆకట్టుకున్నారు. కృష్ణుని అవతారంలో చిన్నారులు అధిక సంఖ్యలో వేషధారణలో పాల్గొని ఆట, పాటలతో ఆలరించారు. ఆయా గ్రామాల్లో శ్రీకృష్ణకి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉట్టికొట్టే కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కడెం, ప్రభాతవార్త :



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు కడెం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. పలు ఆయాల్లో ఉదయం నుంచి స్వామివారికి విశేష పూజలు జరిపారు. ఈ వేడుకల్లో భాగంగా బాలబాలికలు కృష్ణుడు, గోపిక, రాధల వేషదారణలతో తమ తమ ఇంట్ల సందడి చేశారు. వెన్నకుండలతో తమ తమ ఇళ్లలో సందడి చేశారు. వెన్నకుండలతో బాలబాలికల హడావుడి ముచ్చట గొలపడం జరిగింది. కృష్ణుని ఆటపాటలు అందరినీ అలరించాయి.

## రాబోయే శాసన సభ ఎన్నికల సందర్భంగా సరిహద్దు రాష్ట్రాల పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం






ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ : తెలంగాణ రాష్ట్రంలో రాబోయే శాసన సభ ఎన్నికల సందర్భంగా గురువారం జిల్లా ఎస్పి కె.అపూర్వరావు అంతరాష్ట్రసరిహద్దు పోలీసు అధికారులతో వాడపల్లి ఇండియన్ సిమెంట్ ఫ్యాక్టరీ కాన్ఫరెన్స్ హాల్ నందు సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈసమావేశం నందు సూర్యాపేట జిల్లా ఎస్‌పి యస్.రాజేంద్రప్రసాద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పలనాడు జిల్లా వై.రవిశంకర్‌రెడ్డి, మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి,కోదాడ డిఎస్‌పి ప్రకాష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్తనపల్లి డిఎస్‌పి ఆదినారాయణ, గురజాల డిఎస్‌పి పల్లపురాజు, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యస్ఐలు మొత్తం 32 మంది అధికారులతో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఎన్నికల నియమావళి పరిరక్షణ ధ్యేయంగా బార్డర్ పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలియజేసిన జిల్లా ఎస్పి ఈ సమావేశం నందు అంతరాష్ట్ర,అంతర్‌జిల్లా పోలీస్ ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎలక్షన్ల యందు ఆ సమయంలో మద్యం, నగదు సరఫరా నియంత్రణ కొరకు చేపట్టాల్సిన చర్యలు గురించి గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల రవాణా నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, పాత దొంగలు,నేరస్తుల సంచారం కట్టడి ఇంటలిజెన్స్ సమాచారం పంచుకోవడం ఎజెండాకు కావాలసిన ప్రణాళికను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అసాంఘీక చర్యలు అసాంఘీక కార్యకలాపాలు అక్రమరవాణా,ప్రలోభాలను నిరోధిస్తూ ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు వేయడం కోసం స్వేచ్ఛను కల్పించడానికి రక్షణకల్పించడం కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని సూచించారు. దీనికోసం సరిహద్దుల్లో పటిష్ట నిఘా ఉంచడం సరిహద్దు అధికారులు ఒకరికొకరు పరస్పరం సమాచారాన్ని చేరవేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపినారు.

## కొనసాగుతున్న మూసీ వరద ప్రవాహం

### -ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



వలిగొండ ప్రభాతవార్త : ఇటీవల కురుస్తున్న వర్షాలకు మూసీ నదికి వరద తాకిడి ఎక్కువ కావడంతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు సూచించారు. మండలంలోని సంగెం గ్రామంలోని భీమలింగం గత్య వద్ద వరద ఉధృతి ఉధృతంగా ఉండడంతో కాజ్‌వేపై రాకపోకలకు అంతరాయం ఎర్పడింది. వాహనదారులు, పాదాచారులు వెళ్లకుండా పోలీసులు భారీ కెడ్‌లు ఏర్పాటు చేసి బందోబస్తు చేస్తున్నారు. గురువారం తహసిల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి భీమలింగం కత్వను సందర్శించి తగు సూచనలు, సలహాలు చేశారు.

## మిర్యాలగూడలో చెవి ముక్కు డాక్టర్ల రాష్ట్రస్థాయి సదస్సు

### -రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ శేఖర్‌రెడ్డి

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : చెవిముక్కు, గొంతు విభాగం డాక్టర్ల రాష్ట్రస్థాయి సదస్సు మిర్యాలగూడ పట్టణంలో ఈనెల 23,24 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ శేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం విలేకర్లతో మాట్లాడుతూ డాక్టర్ల రాష్ట్ర సదస్సుకు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులను ఆహ్వానించినట్లు తెలిపారు.ప్రతి ఏడాది రాష్ట్ర సదస్సు రాష్ట్రంలోని వివిధ జిల్లా కేంద్రాల్లో నిర్వహించడం జరిగిందని, తొలిసారిగా మిర్యాలగూడ పట్టణంలో రాష్ట్ర సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయన్నారు. తెలంగాణ ఏర్పాటైన తదుపరి హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో రాష్ట్ర సదస్సు జరిగిందన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాలు, వివిధ ప్రాంతాల నుండి సుమారు 500మంది డాక్టర్లు హాజరుకానున్నట్లు తెలిపారు. సదస్సులో



వైద్యరంగంలో నూతనంగా వచ్చే పరికరాలు,అపరేషన్లు, టెక్నాలజీ గురించి చర్చిస్తారు. జూనియర్ డాక్టర్లు కొత్త అంశాలను తెలుసుకోవడానికి వేదికగా ఇలాంటి కాన్ఫరెన్సలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఆయన వెంట డాక్టర్లు బసవపున్నారావు, రాకేష్, వంశీ, గంగవరప్రసాద్, ఇమ్మానియేల్‌లున్నారు.

## వ్యర్థాలను నియంత్రించకపోతే అనర్థం

పట్టణంలో 96 మెట్రిక్ టన్నుల వ్యర్థాల ఉత్పత్తి

జీవనోపాధికి దోహదపడుతున్న చెత్త సేకరణ

మున్సిపల్ కమీషనర్ కె.వి.రమణచారి



నల్లగొండ టౌన్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త: వ్యర్థాలను నియంత్రించకపోతే వాయు,జల కాలుష్యం ఏర్పడి పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని మున్సిపల్ కమీషనర్ కెవి రమణాచారి తెలిపారు. ఇంటి నుండివచ్చే వ్యర్థాలను నియంత్రించి వీధులల్లో,డ్రైన్లలో వేయకుండా మున్సిపల్ వాహనాలకు అంది ఇవ్వాలని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని పానగల్‌రోడ్‌లో ఉన్న డంపింగ్ యార్డును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో ఉన్న సుమారు 55 వేల కుటుంబాల నుండి ప్రతిరోజు 96వేల మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతున్నట్లు తెలిపారు. నల్లగొండ పట్టణంలో 106 వాహనాల నుండి చెత్త సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. చెత్త సేకరణ కోసం వాహనాల సిబ్బంది రీసెర్చ్ పార్కుల్ 35మంది సిబ్బంది, మున్సిపల్ సూపర్వైజర్లు పనిచేస్తున్నట్లు వివరించారు. పొడిచెత్త నుండి తయారు చేసిన ఎరువు ద్వారాసుమారు 10కి పైగా కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ శాఖకు ప్రజలు సహకారం అందించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్‌తో పాటు మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, మున్సిపల్‌డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ దిలీప్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిజెపి విస్తృతస్థాయి బూత్ కార్యకర్తల సమావేశం

### ముఖ్య అతిథిగా ఈటల రాజేందర్ రాక



దేవరకొండ,7సెప్టెంబర్,ప్రభాతవార్త :బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మన్ , మాజి మంత్రి ,హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ నేడు (శుక్రవారం) దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్‌లో జరిగే విస్తృత స్థాయి బూత్ కార్యకర్తల సమావేశానికి హాజరవుతున్నారు. ఈ సమావేశానికి భారీ ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కంకణా శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్,లాలు నాయక్, కళ్యాణ్ నాయక్‌లు తెలిపారు.ఈ సందర్భంగా వారు గురువారం సమావేశ ప్రాంగణాన్ని పరిశీలించారు.సభ వేదిక,ప్రాంగణం, పార్కింగ్, తదితర వాటిపై చర్చించారు.ఈ సమావేశం విజయవంతం చేసేలా ప్రణాళికలు తయారు చేశారు. ముఖ్యఅతిథిగా ఈటెల రాజేందర్ రానున్న నేపథ్యంలో పట్టణంలో ఫ్లెక్సీలు, భారీ జెండాలు ఏర్పాటు చేశారు.సమావేశానికి వచ్చే కార్యకర్తలకు భోజన ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. బిజెపి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.దేవరకొండ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. సమావేశ ప్రాంగణ పరిశీలనలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ నరసింహారావు, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య, పబ్బు సైదులు, పగిళ్ల సాగర్, జల్దా బాస్కర్, మల్లేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి జోరుగా వలసలు



దేవరకొండ,7సెప్టెంబర్,ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండమల్లేపల్లి మండలం జెత్య తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీనుంచి 100మంది ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలోగులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని అన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి బిఆర్ఎస్ ప్రభుత్వంఅండగా ఉంటుందని అన్నారు. గిరిజనుల సంక్షేమానికి సిఎం కెసిఆర్ ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని ,స్వరాష్ట్రంలో గిరిజన ప్రాంతాలకు కొత్త వెలుగులు నింపడం జరిగిందని అన్నారు.గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడినడ, రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడినడ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దస్రునాయక్, మాజి ఎంపిటిసి మేకల శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు రమావత్ తులసిరామ్, నేనావత్ భద్రు నాయక్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఎస్సై

నార్కట్‌పల్లి,సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

గ్రామాలలో రకరకాల వేషాధారణలలో దొంగలు తిరుగుతూ పక్కా రెక్కీతో దొంగతనాలకు పాల్పడుతున్నారు కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నార్కట్‌పల్లి ఎస్సై సైదాబాబు ప్రజలకు సూచించారు.గ్రామాలలో అల్లమురబ్బా, దువ్వెనలు, పిన్నులు,రిబ్బన్లు అమ్మేవారి ముసుగులో తిరుగుతన్నారని, నిన్నటి రోజున ఆత్మకూరు (ఎం) మండలంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు.ఎవరైనా అనుమానితులు తిరుగుతన్నట్లు అనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.